

అంతర్జాతీయ వేడుకకు విశాఖ వేదిక కావడం గర్వకారణం: మంత్రి వంగలపూడి అనిత

విశాఖపట్నం, మే 24 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు విశాఖ వేదిక కావడం మనందరికీ గర్వకారణమని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. యోగా వేడుకలపై శనివారం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించిన అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇది తమ కార్యక్రమంగా భావించాలని కోరారు. ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ విశాఖ నగరం అంతర్జాతీయ రికార్డుల్లో నమోదయ్యేదుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

సింహగిరి దుర్ఘటనపై

ఇక మిగిలింది ఐదు రోజులే...

ఈ నెల మొదటి వారంలో అధికారులు సమర్పించింది ప్రాథమిక నివేదికే...

- ముగ్గురిపై క్రిమినల్ కేసులు నమోదైనా తదుపరి చర్యలు శూన్యం
- ముందస్తు బెయిల్‌కు యత్నాలు

పూర్తి స్థాయి విచారణ ఎప్పుడు?

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

అప్పన్న చందనోత్సవం రోజున గోడ కూలి ఏడుగురు మరణించిన ఘటనపై ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ పూర్తిస్థాయి నివేదిక సమర్పించేందుకు ఇంకా విచారణ ప్రారంభించలేదు.



సింహగిరిపై గోడ కూలిన ప్రాంతం (ఫైల్ ఫొటో)

సింహగిరిపై గత నెల 30వ తేదీన ప్రమాదం జరగ్గా అదేరోజు ప్రభుత్వం ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీని వేసింది. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేశ్‌కుమార్, నీటి పారుదల శాఖ సీఈ వెంకటేశ్వరరావు, ఈగల్ ఐజీ రవికృష్ణలను నియమించగా వారు ఆ మరుసటిరోజే విశాఖపట్నం వచ్చి విచారణ చేపట్టారు. మూడు రోజులు ఇక్కడే ఉండి, అందరినీ విచారించి ఈ నెల ఐదో తేదీన ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక సమర్పించారు. వెంటనే ప్రభుత్వం ఆ ఘటనకు బాధ్యులుగా పేర్కొంటూ ఏడుగురు అధికారులను సస్పెండ్ చేసింది. వారిలో దేవస్థానం ఇన్‌చార్జి ఈఓ కె.సుబ్బారావు, ఈఈ డీజీ శ్రీనివాసరాజు, డిప్యూటీ ఈఈ కేఎస్ఎన్ మూర్తి, జేఈ కె.బాబ్జీలతో పాటు ఏపీటీడీసీకి చెందిన కె.రమణ (ఈఈ), ఏబీవీఎల్ఆర్ స్వామి (డిప్యూటీ ఈఈ), పి.మదన్‌మోహన్ (ఏఈ) ఉన్నారు. కాంట్రాక్టర్ కె.లక్ష్మీనారాయణ (లక్ష్మణరావు)తో పాటు ఈఈ శ్రీనివాసరాజు, రమణలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు ఆ ముగ్గురు అధికారులపై గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదుచేశారు. వారిని పిలిచి విచారించి, అవసరమైతే అరెస్టు చేయాల్సి ఉంది. సుమారు ఇరవై రోజులు కావస్తోంది. దీనిపై పోలీసుల నుంచి పెద్దగా స్పందన లేదు. కేసులు నమోదైన అధికారులు ముందస్తు బెయిల్ కోసం తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేసుకుంటున్నారు.

పూర్తి విచారణ ఎప్పుడు?

నెల రోజుల్లో పూర్తి నివేదిక ఇవ్వాలని త్రిసభ్య కమిటీని ప్రభుత్వం ఆనాడే కోరింది. అందుకు మరో ఐదు రోజులు మాత్రమే గడువు ఉంది. ఈ నెల ఒకటో తేదీ నుంచి మూడో తేదీ వరకు ఇక్కడే ఉన్న కమిటీ సభ్యులు ఆ తరువాత విజయవాడ వెళ్లిపోయారు. పూర్తిస్థాయి విచారణకు ఇక్కడికి రాలేదు. ఎవరినీ సంప్రతించలేదు. దేవస్థానంలో కేంద్ర ప్రభుత్వ పథకం 'ప్రసాద్' పనులు సవ్యంగా జరగడం లేదని, వాటికి సంబంధించి ముందుగా అనుకున్న మాస్టర్ ప్లాన్‌ను మార్చారని, దానికి ఉన్నతాధికారుల ఆమోదం లేదని కూడా అప్పుడే గుర్తించారు. ఇప్పటికీ ఆ పనుల్లో పురోగతి లేదు. ఆ పనులను పర్యవేక్షిస్తున్న ఆరుగురు ఇంజనీరింగ్ అధికారులను సస్పెండ్ చేయడంతో వాటిని ముందుకు నడిపించేవారు లేరు. వేరొకరికి అదనపు బాధ్యతలు అప్పగించినా, మార్పు చేసిన ప్లాన్‌కు ఆమోదం లేనందున

... మిగతా 6వ పేజీలో



ఇంగ్లండ్ సిరీస్‌కు నితీష్‌కుమార్‌రెడ్డి

- టెస్ట్ జట్టుకు ఎంపిక

విశాఖపట్నం స్పోర్ట్సు, 24 (ఆంధ్రజ్యోతి):

ఇంగ్లండ్‌లో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు నగరానికి చెందిన నితీష్‌కుమార్‌రెడ్డి ఎంపికయ్యాడు. బీసీసీఐ శనివారం ప్రకటించిన 18 మంది సభ్యుల జట్టులో నితీష్ చోటు దక్కించుకున్నాడు. ఆస్ట్రేలియాలో జరిగిన టెస్ట్ సిరీస్‌లో నితీష్‌కుమార్ అద్భుతంగా రాణించిన నేపథ్యంలో ఇంగ్లండ్ సిరీస్‌లో తుది జట్టులో స్థానం లభించడం ఖాయంగా కనిపిస్తోంది. గత ఏడాది భారత్ జట్టులో ప్రవేశించిన నితీష్‌కుమార్‌రెడ్డి అద్భుతమైన ఆటతీరు ప్రదర్శిస్తున్నాడు. ఆస్ట్రేలియాలో ఆడిన తొలి టెస్ట్ (పెర్త్)లో తొలి ఇన్నింగ్స్‌లో 41, రెండో ఇన్నింగ్స్‌లో 38 (నాటౌట్), అడిలైట్‌లో జరిగిన రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 42, రెండో ఇన్నింగ్స్‌లో 42 పరుగులు చేశాడు. మెల్‌బోర్న్‌లో జరిగిన నాలుగో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో అద్భుతమైన సెంచరీ (114) సాధించి ప్రపంచ క్రికెట్ క్రీడారంగంలోని నిపుణులు, మేధావుల మన్ననలు అందుకున్నాడు. జూన్‌లో ఇంగ్లండ్‌లో జరిగే టెస్ట్ సిరీస్‌లో కూడా నితీష్‌కుమార్‌రెడ్డి రాణించాలని నగర క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

రికార్డులు తిరగరాసేలా యోగా డే

ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకూ 2.5 లక్షల మంది భాగస్వామ్యం

26.5 కి.మీ. పొడవునా 127 కంపార్టుమెంట్లు



ఆర్కే బీచ్ వద్ద నిర్వహించిన యోగా మాసోత్సవంలో ఆసనాలు వేస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, హోం మంత్రి అనిత, ఎమ్మెల్యేలు, కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీసు అధికారులు, నేవీ సిబ్బంది

- కంపార్టుమెంటుకు 1,000 మంది
- ప్రత్యామ్నాయంగా ఏయూలో వేదిక
- ప్రజా ప్రతినిధులు, అధికారులతో ఇన్‌చార్జి మంత్రి, హోం మంత్రి సమీక్ష

విశాఖపట్నం, మే 24 (ఆంధ్రజ్యోతి):

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను వచ్చే నెల 21న అట్టహాసంగా, గత రికార్డులు తిరగరాసేలా నిర్వహించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితతో కలిసి శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యోగా వేడుకల్లో నగర పౌరులు, ఉద్యోగులు, విద్యార్థులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, నేవీ, కోస్టుగార్డు, యోగా అసోసియేషన్లు, వాకర్స్ అసోసియేషన్లు, వ్యాపారులు, విభిన్న ప్రతిభావంతులు, కార్మికులు...అందరూ పాల్గొనేలా అధికారులు చూడాలన్నారు.

కంపార్టుమెంటుకు 1,000 మంది...

యోగా వేడుకలకు సంబంధించి వివరాలను కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ సమావేశంలో వివరించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించాలంటే భాగస్వాములంతా ఒకే వేదికపై కొనసాగాలని, మధ్యలో ఎక్కడా కనెక్టవిటీ తెగిపోకూడదన్నారు. అందువల్ల ఆర్కే బీచ్ రోడ్డులో కాళీమాత గుడి నుంచి భీమిలి వరకూ 26.5 కి.మీ. పొడవునా కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు పేర్కొన్నారు. ప్రధాన వేదిక కాళీమాత గుడి నుంచి వైఎంసీఏ వరకూ ఉంటుందని, దీంట్లోనే ప్రధానమంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొంటారన్నారు. ఆర్కే బీచ్ నుంచి

... మిగతా 6వ పేజీలో

ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌కు బాంబు బెదిరింపు

క్షుణ్ణంగా సోదాలు నిర్వహించిన బాంబు, డాగ్ స్క్వాడ్‌లు

- అటువంటిదేమీ లేకపోవడంతో ఊపిరిపీల్చుకున్న సిటీ పోలీసు, జీఆర్పీ ఆర్పీఎఫ్ సిబ్బంది



ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌లో డాగ్‌స్క్వాడ్ తనిఖీలు



ఉత్తరప్రదేశ్ యువకుడికి చెందిన బ్యాగు

విశాఖపట్నం, మే 24 (ఆంధ్రజ్యోతి):

ముంబై నుంచి విశాఖపట్నం వచ్చే ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ (18620)లో బాంబు ఉన్నట్టు శనివారం అజ్ఞాత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ రావడంతో కలకలం రేగింది. రైలు ప్లాట్‌ఫామ్‌కు చేరిన వెంటనే బాంబు, డాగ్ స్క్వాడ్‌లు క్షుణ్ణంగా తనిఖీ చేసి బాంబు లేదని నిర్ధారించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే...విజయవాడ బీసెంట్‌రోడ్డులో బాంబు పెట్టినట్టు శనివారం బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. అక్కడ సోదాలు జరుగుతుండగానే ముంబై నుంచి విశాఖ వచ్చే ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌కు కూడా బాంబు బెదిరింపు రావడంతో జీఆర్పీ, రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్)తోపాటు నగర పోలీసు శాఖ అప్రమత్తమయ్యాయి. షెడ్యూల్ ప్రకారం ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ (18620) ఉదయం 10.50 గంటలకు విశాఖ రైల్వే స్టేషన్‌కు చేరాల్సి ఉండగా, మూడు గంటలు ఆలస్యంగా మధ్యాహ్నం 1.48 గంటల ప్రాంతంలో వచ్చింది. బాంబు, డాగ్ స్క్వాడ్‌లు హుటాహుటిన తనిఖీలు చేపట్టాయి. సెకండ్

... మిగతా 6వ పేజీలో

అనగనగా...

కథలతో చిన్నారుల్లో మనోవికాసం

- ఏకాగ్రతను, జిజ్ఞాసను పెంచడంలో కథలు కీలకంగా నిలుస్తాయంటున్న నిపుణులు
- భాషపై పట్టు పెరగడంతోపాటు విశ్లేషణాత్మక గుణం అలవడేందుకు అవకాశం
- ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ నుంచి దూరంగా ఉంచేందుకు, మంచి నిద్రను అందించేందుకు దోహదం
- తల్లిదండ్రులు సమయం వెచ్చించడం అవసరం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

"అనగనగా ఒక రాజు...ఆ రాజుకు ఏడుగురు కొడుకులు. ఏడుగురూ వేటకు వెళ్లారు. ఏడు చేపలు తెచ్చారు..." ఇలా ఒకప్పుడు పిల్లలకు అమ్మమ్మో, నానమ్మో, తాతయ్యో చందమామను చూపిస్తూ కథలు చెప్పేవారు. అలా కథలు వింటూనే పిల్లలు నిద్రపోయేవారు. కథలు నిద్ర పుచ్చడానికి మాత్రమే కాదు, పిల్లల్లో జిజ్ఞాసను, ఊహాశక్తిని పెంపొందించేందుకు ఎంతగానో దోహదం చేస్తాయి. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. ఇంట్లోని పిల్లలందరినీ ఒకచోట కూర్చోబెట్టి పెద్దవాళ్లు కథలు చెప్పేవాళ్లు. ఇప్పుడా పరిస్థితి లేదు. ఉదయం నుంచి రాత్రి వరకు ఉద్యోగాలు, వ్యాపారాల్లో నిమగ్నమయ్యే తల్లిదండ్రులు...పిల్లలతో గడిపేందుకు సమయం కూడా కేటాయించడం లేదు. ఇక, కథలు చెప్పడానికి అవకాశం ఎక్కడ?. కొంతమంది తల్లిదండ్రులు పిల్లలకు స్మార్ట్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు ఇచ్చి...పరోక్షంగా వారు మానసిక సమస్యల బారినపడేలా చేస్తున్నారు.



కథలు పిల్లల మానసిక వికాసానికి ఎంతగానో దోహదం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ పడుకునే ముందు చెప్పే కథలు కొన్నేళ్లపాటు పిల్లల మెదళ్లలో కదలాడుతుంటాయి. రోజువారీ చెప్పే కథలు పిల్లల్లో ఊహాశక్తిని పెంపొందించడంతోపాటు భాషా వికాసానికి ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు.

వ్యక్తిత్వ వికాసానికి దోహదం

పిల్లలకు ప్రతిరోజూ ఒక మంచి కథను చెప్పడం వల్ల వ్యక్తిత్వ వికాసం సాధ్యపడుతుందని నిపుణులు చెబుతున్నారు. కథలు చెప్పేటప్పుడు పిల్లల ధ్యాస పూర్తిగా కథపైనే ఉంటుంది. కాబట్టి, వారి ఏకాగ్రత పెరుగుతుంది. ఆసక్తి కూడా పెరుగుతుంది. ఇదే ఆసక్తి తరువాత చదువుపైనా పెరిగేందుకు కథలు దోహదం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, పదేళ్లలోపు మాత్రమే కథలు వినడానికి ఆసక్తి చూపిస్తారని, ఆలోగానే పిల్లలకు తల్లిదండ్రులు ఆ అలవాటు చేయడం అవసరమని నిపుణులు చెబుతున్నారు. కథల వల్ల పిల్లల్లో ఊహాశక్తి కూడా మెరుగవుతుంది.

ఓపిక పెరిగే అవకాశం

ప్రస్తుతం పిల్లల్లో ఎవరైనా చెబితే వినే ఓపిక ఉండడం లేదు. కథలు చెప్పడం వల్ల చిన్నతనం నుంచి వినే ఓపిక పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ కథలను వినిపించే అలవాటు వల్ల పిల్లలు ఎవరైనా ఏదైనా చెబితే వినేందుకు ఆసక్తి చూపిస్తారు. పూర్తిగా విన్న తరువాత వాటిపై స్పందించే గుణం కూడా అలవడుతుందని పేర్కొంటున్నారు. వినడం, తరువాత స్పందించడం అన్నది ఏ వయసులో వారికి అయినా అత్యంత కీలకం. అవతలి వ్యక్తి చెప్పేది పూర్తిగా వినకుండా స్పందించడం అన్నది అనేక అనర్థాలకు దారితీస్తుంది. కథలు చెప్పడం ద్వారా వినే ఓపికను పెంచేందుకు అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

అనేక సంస్థలు..

స్టోరీ టెల్లింగ్‌ను హాబీగా మార్చుకుంటున్న యువత కూడా ఉన్నారు. ప్రస్తుతం వివిధ సంస్థల ఆధ్వర్యంలో స్టోరీ టెల్లింగ్ ప్రోగ్రామ్స్‌ను నిర్వహిస్తున్నారు. అనేక స్కూల్స్ కూడా స్టోరీ టెల్లర్స్‌ను రిక్రూట్ చేసుకుంటున్నాయి. అయితే బయట ఇతరులు చెప్పే స్టోరీల కంటే తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు చెప్పే స్టోరీలు పిల్లల మనసుకు హత్తుకుంటాయి. రాత్రి పడుకునే సమయంలో పిల్లలకు ఈ కథలను చెప్పడం వల్ల వారితో అనుబంధం మరింత పెరుగుతుంది. పిల్లలు కూడా ఏదైనా ఇబ్బంది ఉంటే తల్లిదండ్రులతో చెప్పుకునేందుకు ఈ సమయం ఉపయోగపడుతుంది.

మంచి నిద్రకు అవకాశం

రాత్రివేళల్లో పిల్లలు పడుకునే సమయంలో ఈ కథలను చెప్పడం వల్ల మంచి ఆరోగ్యకరమైన నిద్రను పొందేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఎంతోమంది పిల్లలు స్మార్ట్ ఫోన్ చూస్తూ, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లతో అర్ధరాత్రి వరకూ ఉంటున్నారు. దీనివల్ల వారికి నిద్ర కరవవుతోంది. ఈ తరహా సమస్యలకు కథ మంచి

... మిగతా 6వ పేజీలో

రౌడీషీటర్లపై ఉక్కుపాదం

- శాంతి ఆశ్రమం గొడవలో 17 మంది అరెస్టు
- నేడు టాస్క్‌ఫోర్స్ పోలీస్ స్టేషన్‌లో దర్బార్

విశాఖపట్నం, మే 24 (ఆంధ్రజ్యోతి):

నగరంలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలని పోలీస్ అధికారులు నిర్ణయించారు. ఇటీవల శాంతి ఆశ్రమం భూవివాదంలో రౌడీషీటర్లు జోక్యం చేసుకుని కొట్టుకున్నారు. శాంతి ఆశ్రమం గొడవలో 25 మంది రౌడీషీటర్లు పాల్గొన్నట్టు ఎంవీపీ పోలీసులు గుర్తించారు. శాంతి ఆశ్రమం భూములపై గొడవపడుతున్న రెండు వర్గాల్లో ఒక వర్గం చిట్టిమాము గ్యాంగ్‌ను, మరో వర్గం పెంటకోట మధు అలియాస్ డాన్ మధు వర్గాన్ని ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో రెండు వర్గాల రౌడీషీటర్లు 13న పరస్పరం కొట్టుకున్నారు. ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సీపీ శంఖబ్రతబాగ్చి దృష్టికి వెళ్లింది. రెండు వర్గాల రౌడీషీటర్లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడంతోపాటు మిగిలిన యాక్టివ్ రౌడీషీటర్లకు ముకుతాడు వేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. దీంతో వివాదంలో జోక్యం చేసుకున్న రెండు వర్గాల రౌడీషీటర్ల కోసం ఎంవీపీ, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా గాలింపు చేపట్టి 17 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిని రిమాండ్‌కు పంపినట్టు సమాచారం. మిగిలిన వారి కోసం గాలిస్తున్నారు. మరోవైపు నగరంలో రౌడీషీటర్లందరినీ ఆదివారం ఉదయం టాస్క్‌ఫోర్స్ స్టేషన్‌లో జరిగే దర్బార్‌కు హాజరుకావాలని అధికారులు ఆదేశించినట్టు తెలిసింది.

బెదిరిస్తే భయపడే రోజులు పోయాయి

- కాంట్రాక్టు కార్మికుల తొలగింపును ఉక్కు యాజమాన్యం తక్షణమే ఉపసంహరించుకోవాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



బహిరంగ సభలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్

కూర్మన్నపాలెం, మే 24 (ఆంధ్రజ్యోతి): ఉక్కు కర్మాగారంలో కాంట్రాక్టు కార్మికుల తొలగింపును తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆయన శనివారం సాయంత్రం కూర్మన్నపాలెంలో ఉక్కు కార్మికుల రిలే నిరాహార దీక్షల శిబిరానికి విచ్చేసి, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధాని మోదీ నిరంకుశ వైఖరితో కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంటే ప్రశ్నించాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వత్తాసు పలుకుతున్నారన్నారు. ఎన్నికల ముందు స్టీలుప్లాంటును కాపాడతామని హామీలు ఇచ్చి, గద్దె నెక్కిన తరువాత విస్మరిస్తున్నారన్నారు. ఉక్కు యాజమాన్యం, ప్రభుత్వాలు, పోలీసులు

... మిగతా 6వ పేజీలో

బదిలీల కోసం 123 మంది హెచ్‌ఎంల దరఖాస్తు

విశాఖపట్నం, మే 24 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో జడ్పీ, ప్రభుత్వ, మునిసిపల్ ఉన్నత పాఠశాలల్లో బదిలీలకు 123 మంది ప్రధానోపాధ్యాయులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో జడ్పీ హెచ్‌ఎంలు 102 మంది, మునిసిపల్ పాఠశాలల హెచ్‌ఎంలు 17 మంది, ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు నలుగురు ఉన్నారు. వీరికి సంబంధించి బదిలీల ప్రొవిజినల్ సీనియారిటీ జాబితా ప్రాంతీయ విద్యా శాఖ, విశాఖ జిల్లా విద్యా శాఖ వెబ్‌సైట్స్‌లో పొందుపరిచారు. బదిలీలకు దరఖాస్తు చేసిన హెచ్‌ఎంలు వెబ్‌సైట్‌లో తమ దరఖాస్తులో పేర్కొన్న వివరాలు సరిచూసుకోవాలని, అభ్యంతరాలు ఉంటే ఆదివారం సాయంత్రంలోగా తెలపాలని పాఠశాల విద్యా శాఖ ప్రాంతీయ సంచాలకులు విజయభాస్కర్, విశాఖ డీఈవో ప్రేమ్‌కుమార్ వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు.

స్కూల్ అసిస్టెంట్ బదిలీలకు దరఖాస్తు గడువు పెంపు

స్కూలు అసిస్టెంట్ల బదిలీలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఆదివారం ఉదయం 11.45 గంటల వరకు పెంచామని విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ తెలిపారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం శనివారం రాత్రి 12 గంటలతో గడువు ముగుస్తుందన్నారు. అయితే ఆదివారం ఉదయం 11.45 గంటల వరకూ గడువు పెంచినట్టు తెలిపారు.







గరుడ వాహనంపై స్వామివారు

అప్పన్నకు వైభవంగా గరుడ సేవ

సింహాచలం, మే 24 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత సేవల్లో భాగంగా శనివారం గరుడ వాహన సేవ వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయదేవేరులతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం నారసింహ అష్టోత్తర శతనామావళితో పూజలు చేసి, గరుడ వాహనంపై ఉన్న స్వామివారి చుట్టూ భక్తులు ముమ్మారు ప్రదక్షిణలు చేశారు. తరువాత పాంచరాత్రాగమశాస్త్ర విధానంలో స్వామివారికి ఆర్జిత నిత్య కల్యాణం నిర్వహించారు.

శ్రీవారికి ప్రత్యేక పూజలు

సాగర్‌నగర్, మే 24 (ఆంధ్రజ్యోతి) : రుషికొండలో ఉన్న మహాలక్ష్మీ, గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు శనివారం పూజలు నిర్వహించారు. తొలుత అర్చకులు సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు జరిపారు. అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు.

ప్రశాంతంగా టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు

ఎండాడ, మే 24 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. శనివారం జీవశాస్త్రం పరీక్ష జరిగినట్టు డీఈవో ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఈమేరకు ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 2197 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 1753 మంది హాజరైనట్టు చెప్పారు. పరీక్షా కేంద్రాలను స్క్వాడ్ బృందాలు పరిశీలించాయన్నారు. అలాగే ఏపీ ఓపెన్ స్కూల్‌లో సాంఘిక శాస్త్రం పరీక్ష జరిగింది. 200 మంది విద్యార్థులకు 167 మంది హాజరయ్యారు. ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షలు నాలుగు కేంద్రాల్లో నిర్వహించగా జీవశాస్త్రం, వాణిజ్య శాస్త్రం, వాణిజ్య వ్యాపార శాస్త్రం పరీక్షలకు 154 మందికి గాను 130 మంది హాజరయ్యారు.

బీవీకే కళాశాలలో సేంద్రీయ మామిడి పండ్ల మేళా

విశాలాక్షినగర్, మే 24 (ఆంధ్రజ్యోతి) : సేంద్రీయ మామిడి పండ్ల మేళా నగరవాసులకు కొత్త అనుభూతిని కలిగిస్తుందని గోఆధారిత ప్రకృతి ఆధారిత రైతుల సంఘం నాయకుడు, వారాహి రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ రామకృష్ణమూర్తి అన్నారు. 9వ వార్డు పరిధిలోని విశాలాక్షినగర్‌లో ఉన్న బీవీకే కళాశాలలో రైతు శాస్త్రవేత్త కొంగర రమేశ్, సంగం సంఘం విశాఖ అధ్యక్షుడు రాజుతో కలిసి శనివారం ఆయన సేంద్రీయ మామిడి పండ్ల మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అరుదైన మామిడి రకాలను మేళాలో అందుబాటులో ఉంచామని చెప్పారు. ఆదివారం కూడా మేళా కొనసాగుతుందని తెలిపారు.









దర్శనం కోసం క్యూలో ఉన్న భక్తులు



రాష్ట్ర ఎన్నికల అధికారి నీలం సాహ్నికి స్వామివారి చిత్రపటం బహూకరిస్తున్న ఈఓ సుజాత

అప్పన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

సింహాచలం, మే 24 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి దర్శనానికి భక్తులు శనివారం పెద్ద సంఖ్యలో పోటెత్తారు. వేకువజామున ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అనేక మంది సింహాచలం చేరుకున్నారు. తొలుత వరాహ పుష్కరిణిలో స్నానాలు ఆచరించి, అనంతరం అడివివరం గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలో అటవీ మార్గంలో ఉన్న భైరవస్వామిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి సింహగిరికి చేరుకుని తలనీలాలు సమర్పించి, గంగధారలో స్నానాలు చేసి అప్పన్నను దర్శించుకున్నారు. భక్తుల రద్దీతో కేశఖండన శాల, దర్శనాల క్యూలు, ప్రసాద విక్రయ శాల కిటకిటలాడాయి.

స్వామివారి సన్నిధిలో ప్రముఖులు

రాష్ట్ర ఎన్నికల అధికారి నీలం సాహ్ని, గ్రూప్ 1 అండ్ 2 నుంచి ఐఏఎస్‌గా పదోన్నతి పొంది శిక్షణ పొందుతున్న ఎనిమిది మంది అధికారులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి దేవస్థానం డిప్యూటీ ఈఓ సింగం రాధ, ఏఈఓ పిళ్లా శ్రీనివాసరావు పూర్ణ అధికార లాంఛనాలతో ఆహ్వానం పలికారు. కప్ప స్తంభం ఆలింగనం చేసుకున్న వారి గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారి దర్శనం తరువాత వేద పండితులు ఆశీర్వచనాలీయగా, అధికారులు శేష వస్త్రాలతో సత్కరించి ప్రసాదాలను అందజేశారు.

యోగా దినోత్సవం విజయవంతం చేయండి

ఎండాడ, మే 24 (ఆంధ్రజ్యోతి) : నగరంలో వచ్చేనెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ (డీజీఈ) కె. శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన విశాఖ వ్యాలీ స్కూల్‌లో విశాఖ, విజయనగరం, అనకాపల్లి జిల్లాల సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్కే బీచ్‌లో వచ్చే నెల 21న నిర్వహించే యోగా దినోత్సవం ఏర్పాట్లపై సమీక్షించారు. ప్రతిఒక్కరూ వారికి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. నగరం నుంచి భీమిలి వరకు ఉన్న అన్ని పాఠశాలల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో విద్యా శాఖ ఆర్జేడీ బి. విజయభాస్కర్, కన్సల్టెంట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్స్ ఆర్ఎస్ఎన్ శర్మ, ఎస్జీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తిరాజు, డీఈవో ప్రేమకుమార్, విశాఖ, అనకాపల్లి జిల్లాల సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్లు సెక్టోరల్ అధికారులు, ఎండీవోలు. వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీజీఈ శ్రీనివాసరెడ్డి

దేవస్థానం ఉద్యోగులకు పదోన్నతులు

సింహాచలం, మే 24 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో పనిచేస్తున్న నలుగురు ఉద్యోగులకు పదోన్నతి కల్పిస్తూ ఈఓ సుజాత ఉత్తర్వులు జారీ చేశారు. జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న టి. రేవతి, కోరాడ శ్రీనివాస సాయికు సీనియర్ అసిస్టెంట్లుగా, రికార్డు అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ఎన్. బాల భాస్కర్‌సాయి, ఎస్. ప్రశాంత్‌కు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించారు.ఆయా ఉద్యోగులకు ఈఓ శనివారం తన కార్యాలయంలో ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో ఏఈఓ రమణమూర్తి, డీఈఈ రామరాజు పర్యవేక్షణాధికారి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

'కాలనీ ఇళ్ల బినామీలపై విచారణ జరపాలి'

తగరపువలస, మే 24 (ఆంధ్రజ్యోతి) :జీవీఎంసీ రెండో వార్డు పరిధిలో ఉన్న కాలనీ ఇళ్ల లబ్ధిదారుల్లో చాలామంది బినామీలు ఉన్నారని సంగివలసకు చెందిన టీడీపీ నాయకుడు చోడిపల్లి జయశంకర్ ఆరోపించారు. 'నిరుపయోగంగా కాలనీ ఇళ్లు' అన్న శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో శనివారం వచ్చిన కథనానికి ఆయన స్పందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీ ఇళ్లల్లో చాలమంది బినామీలు ఉన్నారని, కొంతమంది నాయకులు నిరుపయోగంగా ఉన్న ఇళ్లను అమ్మకాలు చేస్తున్నారని తెలిపారు. సర్వే నంబరు 12లో వంద గజాల చొప్పున కొంతమంది పేదలకు ఇళ్లు కేటాయించారని, వారిలో అత్యధికులు అందులో లేరని చెప్పారు. కాలనీలో 30 అడుగుల మేర రోడ్ల కోసం స్థలాలు విడిచిపెట్టగా వాటిని కూడా కొంత మంది ఆక్రమించారన్నారు. వార్డు పరిధిలో భూములకు విలువ పెరిగిపోవడంతో ఆక్రమణదారులు కాలనీ ఇళ్ల స్థలాలు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. దీనిపై ఎమ్మెల్యే గంటాకు ఫిర్యాదు చేస్తామన్నారు.

లోన్ యాప్స్ కేసులో మరో ఇద్దరి అరెస్టు

ఎండాడ,మే 24 (ఆంధ్రజ్యోతి) :ఇన్‌స్టెంట్ లోన్ యాప్స్ ఫ్రాడ్ కేసులో సైబర్ క్రైం పోలీసులు శనివారం మరో ఇద్దరిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. నగరంలోని మహారాణిపేటకు చెందిన వ్యక్తి రూ. 2 వేల అనాథరైజ్డ్ ఆన్‌లైన్ ఇన్‌స్టెంట్ లోన్ యాప్ నుంచి రుణం తీసుకుని తిరిగి డబ్బులు చెల్లించాడు. చెల్లించిన నగదు రాలేదని ఇంకా ఎక్కువ మొత్తంలో చెల్లించాలంటూ సైబర్ నేరగాళ్లు అతన్ని పలు విధాలుగా మానసిక వేదనకు గురిచేశారు. అతని భార్య ఫొటోలను మార్ఫింగ్ చేసి అతని స్నేహితులకు పంపించారు. దీంతో బాధిత వ్యక్తి ఆత్మహత్య చేసుకోగా, అతని భార్య లోన్ తీసుకున్న క్యాష్ మ్యాక్స్‌లో నగదు జమ చేసి, నగర పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కేసును సీపీ సీరియస్‌గా తీసుకుని 16 మందిని అరెస్టు చేయించారు. అరెస్ట్ అయి జ్యూడిషియల్ కస్టడీలో ఉన్న మాకన భరత్ ఇచ్చిన సమాచారం మేరకు లోన్ యాప్స్ కేసులో కీలకంగా ఉన్న మోహిత్ విశాల్‌తో పాటు విశాల్‌కు అకౌంట్లు సమకూరుస్తున్న తేజ శంకర్‌ను సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు.

నిత్యాన్న ప్రసాద పథకానికి రూ. లక్ష విరాళం

సింహాచలం, మే 24 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్న పథకానికి గాజువాక ప్రాంతానికి చెందిన నగిరెడ్డి నరసింహమూర్తి రూ. లక్ష విరాళంగా సమర్పించారు. విరాళం మొత్తాన్ని నగదు రూపంలో దేవాలయ ప్రజా సంబంధాల విభాగం పర్యవేక్షణాధికారి పద్మనాభ రాజు (విక్రమ్)కు శనివా రం ఆయన అందజేశారు. ఆలయ ఆచారం ప్రకారం అధికారులు దాత కుటుంబ సభ్యులకు స్వామివారి అంతరాలయం దర్శనం కల్పించి, శాలువతో సత్కరించి, ప్రదాసాలు అందజేశారు.

సరస్వతీ పుష్కరాల బస్సు ప్రారంభం

ద్వారకాబస్‌స్టేషన్, మే 25 (ఆంధ్రజ్యోతి): సరస్వతీ పుష్కరాల ప్రత్యేక బస్సును విశాఖ డిపోలో డీఎం గంగాధరరావు ప్రారంభించారు. ఈ బస్సు ద్వారకా బస్‌స్టేషన్, ఎన్ఏడీ కొత్తరోడ్డు, పాత గాజువాక కూడళ్లలో ప్రయాణికులను ఎక్కించుకుని తెలంగాణలోని సరస్వతీ పుష్కరాల వద్దకు చేరుకుంటుంది. పుష్కరాలకు వెళ్లే వారి డిమాండ్ ఉంటే ఆదివారం కూడా ప్రత్యేక బస్సులు నడుపుతామని పేర్కొన్నారు.

సింహగిరి దుర్ఘటనపై పూర్తిస్థాయి విచారణ ఎప్పుడు?

(5వ పేజీ తరువాయి)

ముందుకు వెళ్లలేకపోతున్నారు. అదొక్కటే కాకుండా చందనోత్సవం నిర్వహణలో అనేక లోపాలు బయటపడ్డాయి. టికెట్ల విక్రయాలు, దేవస్థానం అధికారుల నిర్లక్ష్యం వంటి అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రతి ఏటా ఈ ఉత్సవం వైఫల్యాలపై ప్రభుత్వానికి నివేదికలు సమర్పించడం తప్పితే అటు నుంచి ఎటువంటి చర్యలు లేకపోవడంతో ఇక్కడి అధికారులు, సిబ్బందిలో భయం లేకుండా పోయింది. ఇప్పుడు కూడా గోడ కూలి ఏడుగురు మరణించడం వల్ల చర్యలు చేపట్టారే తప్ప ఉత్సవ నిర్వహణలో లోపాలకు సంబంధించి ఎటువంటి విచారణ జరగలేదు. చర్యలూ లేవు. ప్రభుత్వం తాత్కాలిక నివేదిక చర్యలతో ఆగిపోకుండా పూర్తి ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. చందనోత్సవం అంటే అధికారులు అత్యంత జాగ్రత్తగా పనిచేసేలా చర్యలు చేపట్టాల్సి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పద్మనాభంలో బంగారమ్మ పండగకు ఏర్పాట్లు

పద్మనాభం, మే 24 (ఆంధ్రజ్యోతి) :పద్మనాభంలో బంగారమ్మ పండగకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉత్సవంలో భాగంగా బంగారమ్మ, దుర్గాలమ్మ, పైడితల్లి అమ్మవార్ల గుడి ప్రాంతాలను గ్రామస్థులు శనివారం పరిశుభ్రం చేశారు. బంగారమ్మ ఆలయాన్ని నీటితో శుభ్రం చేసి మహిళలు పూజలు చేశారు. అనంతరం ఆదివారం జరిగే ఉబిడి ఉత్సవం చాటింపు వేశారు. సోమవారం బంగారమ్మ దేవర సంబరం నిర్వహించి అమ్మవారిని గ్రామంలోకి తోడ్కొని వస్తారు.గ్రామంలో ఉన్న మందిరంలో నిలుపుతారు. మంగళవారం నుంచి జూన్ 1 వరకు ప్రతిరోజూ ఘటాల ఊరేగింపు, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 2న తొలేళ్ల ఉత్సవం, 3న అనుపోత్సవం, 4న కనుమ పండగ జరుగుతాయి.

కృష్ణాపురం సచివాలయం తనిఖీ

పద్మనాభం, మే 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కృష్ణాపురం సచివాలయాన్ని ఎంపీడీఓ విజయకుమార్,డిప్యూటీ ఎంపీడీఓ మీనాకుమారి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలతో పాటు అంతర్జాతీయ యోగా దినోత్సవంపై చేపడుతున్న సర్వే ఏమేరకు వచ్చాయన్న వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. వారితో పాటు కార్యదర్శి సువర్ణ ఉన్నారు.

రికార్డులు తిరగరాసేలా యోగా డే

(5వ పేజీ తరువాయి)

భీమిలి వరకు 26.5 కి.మీ. పొడవునా 127 కంపార్టుమెంట్లు ఏర్పాటుచేస్తున్నామని, ప్రతి కంపార్టుమెంటులో 1,000 మంది పాల్గొంటారన్నారు. ప్రతి కంపార్టుమెంటుకు ఇన్‌చార్జి, 10 మంది వలంటీర్లు ఉంటారన్నారు. ప్రతిచోట చిన్న వేదిక, మైక్ సిస్టమ్, అభ్యాసకులు కనిపించేలా ఎల్ఈడీ స్క్రీన్లు పెడతామన్నారు. తొమ్మిది కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా, 18.5 కి.మీ పొడవున రోడ్డుకు ఒకవైపు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రధాన రహదారిపై 1.24 లక్షల మందిని, మరొక 25 అదనపు వేదికల్లో మిగిలిన వారిని భాగస్వామ్యం చేస్తామన్నారు. ఆర్గానిక్ బ్రేక్ ఫాస్ట్ పెట్టేందుకు యోచిస్తున్నట్టు కలెక్టర్ వివరించారు. జిల్లాలో వివిధ యోగా అసోసియేషన్లతో సమన్వయం చేసుకుని మూడు దశల్లో శిక్షణ అందిస్తామని, ఇప్పటికే టీవోటీ, మాస్టర్ ట్రైనీలను గుర్తించామని, వారి ద్వారా మండల, గ్రామ స్థాయిల్లో శిక్షణ ఇస్తామన్నారు.

వర్షం వస్తే ప్రత్యామ్నాయంగా ఏయూలో వేదిక

ఒకవేళ జూన్ 21న వర్షం వస్తే కార్యక్రమం నిర్వహణకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ప్రధాని, గవర్నర్, సీఎం, మంత్రులు, ఇతర ప్రముఖులు పది వేల మంది యోగాసనాలు వేసేలా షెడ్లు వేస్తున్నామని, ఇవి జూన్ 12వ తేదీకల్లా అందుబాటులోకి వస్తాయన్నారు. వర్షం లేకపోతే వుడా పార్కు సర్కిల్ నుంచి చినవాల్తేర్ రోడ్డు,ఏయూ అవుట్‌గేటు మార్గం గుండా ఇంజనీరింగ్ కళాశాలకు అనుసంధానం చేస్తామన్నారు. సమీక్షలో ప్రభుత్వ విప్‌లు పి.గణబాబు, వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పి.విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్‌సీడ్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి, ఎన్టీఆర్ వైద్యసేవా వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డీసీపీలు అజిత వేజెండ్ల, మేరీ ప్రశాంతి, డీఆర్వో భవానీశంకర్, ఆర్డీవోలు శ్రీలేఖ, సంగీత్‌మాధుర్, నేవీ, కోస్టుగార్డు, జిల్లాలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌కు బాంబు బెదిరింపు

(5వ పేజీ తరువాయి)

సిట్టింగ్ (ఎస్-2) కోచ్‌లో సీటు నంబర్ 80 వద్ద అనుమానాస్పద బ్యాగ్‌ను రైల్వే పోలీసులు గుర్తించారు. వెంటనే బాంబు స్క్వాడ్ తమ వద్ద ఉన్న పరికరాలతో తనిఖీ చేయగా....ఆ బ్యాగ్‌లో బాంబు లేదని తేలింది. దీంతో పోలీసులు బ్యాగ్‌ను తెరిచి చూడగా దుస్తులు, సబ్బులు, ఆధార్‌కార్డు లభ్యమయ్యాయి. ఆధార్ కార్డులోని వివరాలను బట్టి ఉత్తర ప్రదేశ్‌కు చెందిన శ్రీరామ్ తివారీదిగా గుర్తించారు.

ప్రయాణికుల ఆందోళన

రైలు ఆగిన వెంటనే బాంబు, డాగ్ స్క్వాడ్‌లు, పోలీసు బలగాలు కోచ్‌లలోకి ప్రవేశించి సోదాలు నిర్వహిస్తున్న సమయంలో బాంబు బెదిరింపు వచ్చిందని తెలుసుకున్న ప్రయాణికులు...భయాందోళనకు గురై లగేజీ పట్టుకుని స్టేషన్ బయటకు పరుగులు తీశారు.

బెదిరిస్తే భయపడే రోజులు పోయాయి

(5వ పేజీ తరువాయి)

బెదిరిస్తే భయపడే రోజులు పోయాయని, సమ్మె ఇంకా ఉధృతం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జోక్యం చేసుకొని ప్రధానమంత్రితో మాట్లాడి కార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్నారు. ఈ పోరాటంలో సీపీఎం వెన్నంటి ఉంటుందనీ, కార్మిక లోకమంతా ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ అధ్యక్షులు ఎం.జగ్గునాయుడు, సీపీఎం నాయకులు కె.లోకనాథం, ఏఐటీయూసీ జాతీయ నాయకులు డి. ఆదినారాయణ, కార్మిక నేతలు జె.అయోధ్యరామ్, ఎన్.రామారావు, గణపతిరెడ్డి, యు.రామస్వామి, పరందామయ్య, స్టీలు కాంట్రాక్టు లేబర్ యూనియన్ అఖిలపక్ష కార్మిక సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు నారాయణరాజుపేట ఇనాం భూముల రైతుల వినతి

భీమునిపట్నం (రూరల్), మే 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నారాయణరాజుపేట గ్రామానికి చెందిన 450 ఎకరాలను అదే గ్రామానికి చెందిన దాట్ల ప్రసాదరాజు అమ్మకం చేశారని, దానిపై విచారణ జరపాలని ఆ గ్రామ రైతులు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను కోరారు. శనివారం వారు అమరావతిలోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామంలో వందేళ్లకు పైగా తమ సాగుబడిలో ఉన్న ఇనాం భూములను అదే ప్రాంతానికి చెందిన ప్రసాదరాజు రూ. 14 కోట్లకు అమ్మకం చేశారని చెప్పారు. తమ పూర్వీకులకు ఫారం 8 ఉందని, ఆ భూములు తమకే చెందుతాయని ఆయన చెబుతున్నారన్నారు. 1956 నుంచి తమకు సంబంధించిన రికార్డులన్నీ ఉన్నాయని అంటున్నారని తెలిపారు. ఐదు పంచాయతీలకు చెందిన రైతులు ఆ భూముల్లో సాగుదారులుగా ఉన్నారని, ఇప్పటికీ తామే వాటిని సాగు చేస్తున్నామని వినతి పత్రంలో పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ గతంలో పరిశీలన చేసి సాగుదారులుగా ఉన్న వారికే భూ ములు చెందుతాయని చెప్పారని, కానీ ఆయన ఎలా అమ్మకం చేశారో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు అనుచరుడిగా ఉన్న వ్యక్తి ఈవిధంగా చేశారని ఆరోపించారు. దీనిపై స్పందించిన పవన్ కల్యాణ్ తమ లీగల్ బృందానికి వివరాలు అందిస్తున్నానని, వారి నివేదిక మేరకు చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.



పవన్ కల్యాణ్‌కు సమస్యను వివరిస్తున్న రైతులు

దారి కాసిన మృత్యువు

- కారు ఢీకొని దివీస్ ఉద్యోగిని మృతి
- టైరు పంక్చర్ కావడంతో.. రోడ్డు అవతల నుంచి ఇవతల వైపునకు దూసుకువచ్చిన వాహనం
- అదే సమయంలో యువతి రోడ్డు దాటుతుండగా ప్రమాదం



తిరుమలదేవి (ఫైల్‌ఫొటో)

తగరపువలస, మే 24 (ఆంధ్రజ్యోతి) : విధి ఎప్పుడు, ఎవరిని ఏ రూపంలో కాటేస్తుందో తెలియదు. అందుకు ఈ సంఘటనే ఉదాహరణ. తగరపువలస జాతీయ రహదారిపై శనివారం ఉదయం కారు ఢీకొని యువతి మృతి చెందింది. ఏలూరు జిల్లా చాత్రాయి మండలంలోని ఎర్రవానిగూడెం గ్రామానికి చెందిన ఉప్పలపాటి తిరుమలదేవి (25) రెండేళ్లుగా దివీస్ కంపెనీలో పిడిఎస్‌సి విభాగంలో కెమిస్టుగా పనిచేస్తోంది. ఆమె తల్లిదండ్రులు లక్ష్మీనారాయణరాజు, రమణి, సోదరి ఎర్రవానిగూడెంలో ఉండగా, తిరుమలదేవి అదే కంపెనీలో పని చేస్తున్న మరో ముగ్గురు యువతులతో కలిసి సంగివలస వద్ద అపార్టుమెంటులో అద్దెకు నివాసం ఉంటోంది. కుమార్తెను అంత దూరం ఉద్యోగానికి పంపించడానికి తల్లిదండ్రులు తొలుత ఒప్పుకోలేదు. తనలా ఉద్యోగం చేస్తున్న వారితో కలిసి ఉంటానని ఆమె చెప్పడంతో అంగీకరించారు. దివీస్ ఉద్యోగుల్లో కొందరు సొంత వాహనాల్లో విధులకు వెళుతుండగా, మరికొందరు బస్సుల్లో వెళ్తుంటారు. తిరుమలదేవితో పాటు ఆమె రూమేట్స్ ప్రతిరోజూ కంపెనీకి బస్సులో విధులకు వెళ్లి, వస్తుంటారు. శనివారం నలుగురు బస్సు కోసం సంగివలస కూడలికి వచ్చారు.వారు వచ్చేసరికి బస్సు వెళ్లిపోవడంతో డ్రైవర్‌కు ఫోన్ చేయగా, తాళ్లవలస నుంచి మళ్లీ వెనక్కి వస్తానని,అప్పటివరకు రోడ్డు దాటి వేచి ఉంచాలని చెప్పాడు. దీంతో నలుగురు అవతల రోడ్డు నుంచి ఇవతల రోడ్డుకు వస్తుండగా విశాఖ నుంచి శ్రీకాకుళం వెళుతున్న కారు టైరు పంక్చర్ కావడంతో డివైడర్‌ను ఢీకొట్టి ఇవతల వైపు రహదారిపైకి దూసుకువచ్చింది. అదే సమయంలో రోడ్డు దాటుతున్న తిరుమలదేవిని బలంగా ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. యువతి తండ్రి ఫిర్యాదు మేరకు సీఐ తిరుమలరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనగనగా...

(5వ పేజీ తరువాయి)

పరిష్కారంగా నిపుణులు చెబుతున్నారు. పిల్లలను పక్కలో వేసుకుని మీరు చెప్పే కథలు వారిని మంచి నిద్రకు ఉపక్రమించేలా చేస్తాయని పేర్కొంటున్నారు.

ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌కు దూరంగా..

ఒకసారి పిల్లలను కథలకు అలవాటు చేస్తే ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అడిగేందుకు కూడా ఆసక్తి చూపించరు. పిల్లలకు చెప్పేందుకు అనుగుణమైన కథలను ప్రతిరోజూ ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ కథలు చెప్పడం రాకపోయినా యూట్యూబ్‌లో అనేక చానెల్స్ ప్రత్యేకంగా కథలను అందిస్తున్నాయి. కొన్ని బుక్స్ కూడా ఉన్నాయి. వీటిని విని లేదా చదివి పిల్లలకు చెప్పవచ్చు. ఒకవేళ చెప్పేంత తీరిక లేకపోతే పిల్లలను పక్కలో వేసుకుని ఆడియో స్పీకర్ ద్వారా వినిపించవచ్చు. అయితే, ఆ కథ వినే క్రమంలో పిల్లలకు వాటి గురించి విశ్లేషించి చెప్పడం అవసరం అని నిపుణులు చెబుతున్నారు.

ఈ సమస్యలకు పరిష్కారం

ప్రస్తుతంఎంతోమంది పిల్లలు చిన్న వయసు నుంచే హైపర్‌గా రియాక్ట్ కావడం, ఒత్తిడికి గురికావడం, చిరాకు, కోపం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది తల్లిదండ్రులు, గురువులు చెప్పే మాట కూడా వినేందుకు ఆసక్తి చూపించరు. వద్దని వారించినా వినిపించుకోని స్థితిలో ఉన్నారు. కొందరు చిన్నారులు తినేందుకు కూడా ఆసక్తి చూపించరు. ఈ తరహా సమస్యలకు కథలు వినడం పరిష్కారమని నిపుణులు చెబుతున్నారు. ఏడాది వయసు నుంచే పిల్లలకు కథలను చెప్పడం అలవాటు చేయాలి.

నైపుణ్యాలను మెరుగుపరచడంలో దోహదం

- డాక్టర్ బాలాజీ, మానసిక నిపుణులు

కథలు అనేవి చిన్నారుల్లో అనేక నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు ఉపయోగపడతాయి. కథలు చదవడం వల్ల పిల్లలకు మేలు కలుగుతుంది. పిల్లల్లో ఆలోచనాత్మక, విశ్లేషణాత్మక శక్తి పెరగడంతో పాటు కొత్త విషయాన్ని తెలుసుకోవాలనే ఆసక్తి పెరుగుతుంది. కొన్ని కథల్లో ఉండే నీతి వారి జీవితాలపై ప్రభావాన్ని చూపిస్తుంది. పిల్లల్లో సానుకూల దృక్పథాన్ని పెంచడంలో కీలకంగా ఉంటాయి. అలాగే, మాట్లాడే తీరులో మార్పు వస్తుంది. వినే శక్తి, మంచి, చెడులను గుర్తించే సామర్థ్యం కథలతో పెరుగుతుంది. కథలు పట్ల ఆసక్తి పెరిగే చిన్నారులు ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌కు దూరంగా ఉంటారు. ఇది అనేక అనర్థాల నుంచి చిన్నారులను రక్షిస్తుంది. కాబట్టి, తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు ప్రతిరోజూ ఏదో ఒక కథను చెప్పాలి. ఇది వారి జీవితాన్ని మెరుగ్గా మలచేందుకు దోహదం చేస్తుంది.

వాట్సాప్‌లో రైస్ కార్డు సేవలు

- కార్డులో మార్పు చేర్పులకు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు
- మొత్తం ఎనిమిది రకాల సేవలు అందుబాటులోకి

అమరావతి, మే 24 (ఆంధ్రజ్యోతి): రైస్ కార్డులో మార్పుచేర్పులు, ఇతర సేవలకు దరఖాస్తు చేసుకునేందుకు మనమిత్ర (వాట్సాప్ గవర్నెన్స్) సేవలు శనివారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. ఇందులో ఎనిమిది రకాల సేవలు ఉన్నప్పటికీ, ప్రధానంగా కొత్త రైస్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే ఆప్షన్ లేకపోవడంతో దరఖాస్తుదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇలా దరఖాస్తు చేయాలి...

మొబైల్ ఫోనులో 'మనమిత్ర' వాట్సాప్ చాట్‌లోకి వెళ్లి 'హాయ్' అని టైప్ చేస్తే 'సేవను ఎంచుకోండి' అని వస్తుంది. దానిని క్లిక్ చేస్తే 'పౌర సేవను ఎంచుకోండి' అనే బాక్స్‌లో 'సివిల్ సప్లయిస్ సేవలు'పై క్లిక్ చేయాలి. 'దీపం' స్థితి, రైస్ డ్రా స్థితి, రైస్ ఈకేవైసీ స్థితి, రైస్ కార్డు సమర్పణ, రైస్ కార్డులో సభ్యులను జోడించడం, రైస్ కార్డులో సభ్యులను తొలగించడం, తప్పుగా జోడించిన ఆధార్ సీడింగ్ సవరణ, రేషన్ కార్డ్ విభజన దరఖాస్తు.. అనే 8 రకాల సేవలు కనిపిస్తాయి.వీటిలో మీకు అవసరమైన సేవను ఎంపిక చేసుకుని. వివరాలను పూరించడం ద్వారా వాట్సాప్ ద్వారానే దరఖాస్తు చేసుకోవచ్చు.

జాప్యాన్ని నివారించడానికే...

కొత్త రైస్ కార్డులతో పాటు ఇతర సేవల కోసం ఈనెల 7 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అయితే భారీసంఖ్యలో దరఖాస్తులు వస్తుండడంతో ఒత్తిడి పెరిగి సర్వర్లు డౌన్ అయిపోవడం, ఇతర సాంకేతిక సమస్యలతో వాటిని ఆన్‌లైన్ చేయడంలో తీవ్రమైన జాప్యం జరుగుతోంది. దీంతో దరఖాస్తుదారులు సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్‌లో రైస్ కార్డు దరఖాస్తులు సమర్పించడానికి వీలుగా 'మనమిత్ర' (వాట్సాప్ గవర్నెన్స్) సేవలను ఈనెల 15 నుంచే అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే సాంకేతికపరమైన కారణాలతో ఈ సేవలను ప్రకటించిన సమయానికి అందుబాటులోకి తీసుకురాలేకపోయారు. శనివారం నుంచి వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా దరఖాస్తుదారులకు కొంత వెసులుబాటు కల్పించారు. అయితే ఇందులో కొత్త రైస్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేకపోవడంతో సచివాలయాలకు వెళ్లాల్సిందే.

విశాఖ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేద్దాం

» జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోల బాలవీరాంజనేయస్వామి
» బీచ్ రోడ్డులో ఘనంగా యోగా మాసోత్సవం

బీచ్ రోడ్డు, మే 24, (ఆంధ్రజ్యోతి) : విశాఖ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి అన్నారు. అంతర్జాతీయ యోగా మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఆర్కే బీచ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మందిని, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి 5 లక్షల మందిని వచ్చే నెల 21న విశాఖలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగస్వామ్యం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విశేషమైన గుర్తింపు కలిగిన మహా విశాఖ నగరం ప్రాశస్త్యాన్ని, విశిష్టతను, ఖ్యాతిని రెట్టింపు చేసేలా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అందరం కలిసికట్టుగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. యోగా ఎన్నో మానసిక రుగ్మతలకు సమస్యలకు విరుగుడు చూపిస్తుందన్నారు. అందరికీ మంచి ఆరోగ్యాన్ని అందించడానికి దోహదపడుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జూన్ 21న జరిగే ఈ మహోత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ విజయం ఒక్క విశాఖ, రాష్ట్రానికే కాదని, దేశానికి ప్రపంచ స్థాయి రికార్డును అందించాలన్నారు.

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ యోగా అభ్యసనం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంగా సిద్ధిస్తుందన్నారు. మానసిక ఒత్తిడి, ఆందోళనలను తగ్గించడానికి యోగా చాలా ఉపయోగకరమన్నారు. యోగా ద్వారా కీళ్ళ నొప్పులు, వెన్ను నొప్పులు, మోకాళ్ల నొప్పులు మొదలైన వాటిని తగ్గించుకోవచ్చన్నారు. భారతీయ సంస్కృతిలో యోగా ఒక భాగమని, అదేవిధంగా జీవన విధానంలో భాగమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు గండి బాబ్జీ, డీఆర్వో భవానీశంకర్, డీసీపీ అజిత వేజేండ్ల, పోలీస్ అధికారులు, నేవల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి బాలవీరాంజనేయ స్వామి


ఆర్కే బీచ్‌లో ఆసనాలు వేస్తున్న మంత్రి డోల వీరాంజనేయస్వామి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు


ఆసనాలు వేస్తున్న జిల్లా కలెక్టర్ హరింధరప్రసాద్, మంత్రులు అనిత, డోల బాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే గణబాబు


ఆసనాలు వేస్తున్న అధికారులు, మహిళలు

ఎన్నికల ప్రక్రియ సులభతరం కోసం సాఫ్ట్‌వేర్ రూపకల్పన

» రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని


సమావేశంలో మాట్లాడుతున్న నీలం సాహ్ని

వెంకోజీపాలెం, మే 24 (ఆంధ్రజ్యోతి) :ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రక్రియను సులభతరం చేసేందుకు ఎన్నికల నియమ నిబంధనలను ప్రకారం సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలు చేపడుతున్నట్టు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని తెలిపారు. శనివారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహించే ఎన్నికలు,ఓటర్ల నమోదు, ఓటర్ జాబితా తయారీ, సంబంధిత పోలింగ్ స్టేషన్లు, పోటీ చేసే అభ్యర్థుల వివరాలు, నామినేషన్ జాబితా, ఎన్నికలకు సంబంధిత ఇతర ప్రకియలను సులభతరం చేసేందుకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి వివరాలతో కూడిన సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్ వివరించి వాటిపై మరిన్ని సలహాలు, సూచనలను తీసుకునేందుకు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, పంచాయతీల ఎన్నికల నిర్వహణ నుంచి గురించి చర్చిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ క్రమంలో ముందుగా జీవీఎంసీలో సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనదన్నారు. ఇందుకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ ఆన్‌లైన్ అప్లికేషన్‌లో ఎన్నికలు నిర్వహించు ఎలక్షన్ కమిషనర్, సీడీఎంఏ, కమిషనర్లు, అధికారులు, సిబ్బంది, ఓటరు పోర్టల్, పోటీ చేసే అభ్యర్థుల పోర్టల్, లాగిన్, వినియోగించు ప్రక్రియ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరంగా తెలియజేశారు. ఈ సాఫ్ట్‌వేర్‌లో 1200 మందికి ఒక పోలింగ్ స్టేషన్ తయారీ, వివరాలు, రూట్ మ్యాప్ కేటాయింపు, ఓటరు లిస్టు తయారీ, ఓటరు, పోటీ చేయు అభ్యర్థులు స్వయంగా తన పేరును తెలుసుకోవచ్చని, ఓటరు డోర్ నెంబరు సవరణ, ఓటర్ వేకెన్సీ, చనిపోయిన, డిస్ క్వాలిఫై వివరాలు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలు, పోలింగ్ స్టేషన్ల వివరాలు, పోటీ చేయు అభ్యర్థుల పేర్లు, రిజర్వేషన్లు, ఎన్నికల గుర్తుల కేటాయింపు తదితర ఎన్నికలకు సంబంధించిన నిర్వహణ వివరాలు సులభతరం చేసేందుకు ఈ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి వల్ల ఎన్నికలు నిర్వహించు అధికారులకు, సిబ్బందికి ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సమయం వృథా కాకుండా అన్ని వివరాలను వెంటనే సులభంగా లభించే విధంగా సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. ఇందు కోసం సలహాలు, సూచనలను అధికారులను అడిగి తెలుసుకుని, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి జరిగే ప్రవేశపెట్టిన తర్వాత ఎన్నికల నిర్వహణను సంబంధిత కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, పంచాయతీలు నిర్వహించుకోవచ్చని ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలిపారు. అనంతరం సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన అప్లికేషన్ పూర్తి వివరాలను స్టేట్ ఎలక్షన్ కమిషన్ సెక్షన్ ఆఫీసర్ కేఎస్ కుమార్ పీపీటీ ద్వారా అధికారులకు వివరించారు. సమావేశలో జీవీఎంసీ అదను కమిషనర్లు డీవీ రమణ మూర్తి, ఎస్ఎస్ వర్మ, జోనల్ కమిషనర్లు, డీసీఆర్ ఎస్.శ్రీనివాస్, పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణారావు, సిటీ ప్లానరు ధనుంజయరెడ్డి, డీసీపీ రామ్మోహనరావు, అందరూ ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ నగర్ వీధులకు మోక్షం

» యూజీడీ కోసం తవ్వేసిన రోడ్లకు మరమ్మతు


వీధుల్లో నిర్మించిన రోడ్లు

మద్దిలపాలెం, మే 24 (ఆంధజ్యోతి) : గ్రేటర్ విశాఖ 22వ వార్డు నేతాజీ నగర్‌రోడ్డుకు మోక్షం లభించింది. ఇక్కడ భూగర్భ డ్రైనేజీ పనుల కోసం రోడ్లను తవ్వారు. పనులు పూర్తయినా తవ్వేసిన రోడ్లను మాత్రం సక్రమంగా వేయకుండా గోతులతో వదిలేశారు. దీనిపై 'అధ్వానంగా అండర్ డ్రైనేజీ పనులు' శీర్షికన కథనం 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురించడంతో అధికారులు స్పందించి రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. నేతాజీనగర్‌లోని మూడు సందుల్లో తవ్విన గోతులను పూడ్చారు. అంతే కాకుండా సీసీ రోడ్ల నిర్మాణం కూడా చేశారు. దీంతో నాలుగు నెలల నుంచి గోతుల రోడ్లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

'మైనారిటీల సంక్షేమానికి కృషి చేయాలి'

వెంకోజీపాలెం, మే 24 (ఆంధ్రజ్యోతి) : తూర్పు నియోజకవర్గంలో మైనారిటీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారికి అండగా ఉండాలని వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావును వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు, ఏక్యూజే కళాశాల అధినేత ఐహెచ్ ఫరూఖీ కోరారు. శనివారం ఎంఎంటీసీ కాలనీలోని మొల్లి అప్పారావు కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్ట్స్ కోర్సులకు ప్రాధాన్యం కల్పించాలి

» ఏయూ అతిథి అధ్యాపకులు సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎం.సురేష్ మీనన్

వెంకోజీపాలెం, మే 24 (ఆంధ్రజ్యోతి) : ఏయూలో ఆర్ట్స్ కళాశాలలో ఉన్న 20 విభాగాలు, 28 సబ్జెక్టులను అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని, వివక్ష చూపకూడదని, అతిథి అధ్యాపకులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఏయూ అతిథి అధ్యాపకులు సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎం.సురేష్ మీనన్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.

ఇంటర్మీడియేట్‌లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు రూ.27 వేలు వేతనాలు పెంచిన సందర్భంగా ఏయూలోని అతిథి అధ్యాపకులకు కూడా యూజీసీ నిబంధన ప్రకారం నెలవారీ జీతాలు ఇవ్వాలని కోరారు. అదే రకంగా గత సంవత్సరం సిక్స్‌మాన్ కమిటీతో ఇంటర్వ్యూ ఫేస్ చేసి సెలెక్ట్ అయిన అభ్యర్థులకు మళ్లీ ఇంటర్వ్యూ లు చేస్తామనడం అన్యాయమన్నారు. యూనివర్సిటీలో జరిగిన అనేక అన్యాయాలు, అక్రమాలు, ఆర్థిక అవకతవకలపై సరైన విచారణ జరిపి అందరికీ న్యాయం జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత యూనివర్సిటీ అధికారులకు ఉందన్నారు. ఎడ్జస్ట్ ప్రొఫెసర్ అండ్ ప్రాక్టీస్ ప్రొఫెసర్లను కూడా నోటిఫికేషన్, ఇంటర్వ్యూ లేకుండా యూనివర్సిటీలో నెలకు రూ.80 వేలకు పైగా డ్రా చేస్తున్న వారిని కూడా వెనక్కి పంపాలని ఈ సందర్భంగా వర్సిటీ వర్గాలను కోరారు.

దృష్టి లోపం ఉన్నవారికి పథకాలు సక్రమంగా అందేలా చూడాలి

» ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నరసింహారావు



సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ నరసింహారావు

వెంకోజీపాలెం, మే 24 (ఆంధ్రజ్యోతి) : దృష్టి లోపం అత్యంత దురదృష్టకరమని ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ.నరసింహారావు అన్నారు. వికలాంగుల కోసం ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ, వారిలో చాలా మందికి అవగాహన లేక పోవడం, ఉన్నా ఇతరులపై ఆధారపడాల్సి రావడంతో దరఖాస్తు చేసే అవకాశం లేక ఎక్కువ మందికి ఆ పథకాల ఫలాలు అందే అవకాశం లేకుండా పోతోందదని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఏయూలోని సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఇంక్లూజన్ (సీఎస్ఎస్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ప్రొఫెసర్ నరసింహారావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనుగడలో అంధత్వం చాలా ఇబ్బందికరమన్నారు.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ), ఢిల్లీ ఆదేశాలమేరకు సీఎస్ఎస్ఐ డైరెక్టర్ డాక్టర్ పి.సుబ్బారావు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.సుబ్బారావు మాట్లాడుతూ నిరక్షరాస్యత, పథకాల గురించి అవగాహన లేకపోవడం వల్ల ప్రభుత్వ ప్రయోజనాలను పొందలేకపోతున్నారన్నారు. అంతేకాకుండా పేదలు, దృష్టి లోపం ఉన్న వ్యక్తులకు ప్రభుత్వం ప్రయోజనాలను పెంచాలని పేర్కొన్నారు. దృష్టిలోపం ఉన్నవారికి ప్రభుత్వం నెలకు రూ.6 వేలు మొత్తాన్ని సామాజిక పెన్షన్లుగా ఇస్తోందని, ఇది నలుగురు లేదా ఐదుగురు వ్యక్తుల కుటుంబాన్ని పోషించడానికి సరిపోదన్నారు. నగరంలో అధిక అద్దెలు చెల్లించాల్సి ఉంటుందని, దీంతో పెన్షన్‌లో ఎక్కువ భాగం అద్దెలకే సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వారు తమ రెండో అవసరాలను తీర్చుకోవడం కష్టమవుతోందన్నారు. దాదాపు 20 మంది దృష్టి లోపం ఉన్న వ్యక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారిలో ఐదుగురు గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు, ప్లస్ టూ (ఇంటర్మీడియేట్) ఉత్తీర్ణులు. వైకల్యం ఉన్నప్పటికీ సామాజిక పెన్షన్లు పొందడం లేదని, వారికి రేషన్ కార్డులు కూడా లేవన్నారు. నగరంలోని వీధులు, కూడళ్లలో పాటలు పాడటం ద్వారా తమ జీవనోపాధిని పొందుతున్నామని వారు తెలిపారు. విద్యార్హతలు ఉన్నప్పటికీ, అధిక పోటీ కారణంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేకపోతున్నామని వారు విచారం వ్యక్తం చేశారు. వికలాంగ ధ్రువీకరణ పత్రాల జారీ సరళతరం చేయాలని, రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని, ప్రభుత్వం ఇల్లు, ఇళ్ల స్థలాలను కేటాయించాలని, తమకు రేషన్ కార్డులు జారీ చేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

మహారాజా బ్యాంకుకు భారత్‌రత్న సహకారిత సమ్మాన్-2025 అవార్డు


అవార్డు అందుకుంటున్న మహారాజా బ్యాంక్ జనరల్ మేనేజర్ మురళీకృష్ణ వర్మ

విశాఖపట్నం, మే 25 (ఆంధ్రజ్యోతి): మహారాజా బ్యాంకుకు భారత్ రత్న సహకారిత సమ్మాన్-2025 అవార్డు లభించింది. అలాగే బెస్ట్ ఛైర్‌పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు, బెస్ట్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ (ఆంధ్రప్రదేశ్) అవార్డులు కూడా వరించాయి. ముంబైలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మహారాజా బ్యాంక్ జనరల్ మేనేజర్ ఎం.మురళీకృష్ణ వర్మ పాల్గొని ఈ అవార్డులను అందుకున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ సతీశ్ మరాతే, భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కమ్యూనికేషన్ అండ్ ఐటీ డైరెక్టర్ సుమణేశ్ జోషి, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ లక్ష్మీదాస్ చేతుల మీదుగా మురళీకృష్ణ వర్మ అవార్డులను అందుకున్నారు.

మేహాద్రిగెడ్డ రిజర్వాయర్‌లో ఈతకు దిగి వ్యక్తి మృతి


మృతుడు విజయ్‌కుమార్

గోపాలపట్నం, మే 24(ఆంధ్రజ్యోతి): మేహాద్రిగెడ్డ రిజర్వాయర్‌లో ఈతకు దిగి ఓ వ్యక్తి మృతి చెందాడు. పెందుర్తి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రహ్లాదపురానికి చెందిన దాసరి విజయ్‌కుమార్(41) కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేసేవాడు. శనివారం మధ్యాహ్నం స్నేహితులతో కలిసిన అతడు మేహాద్రిగెడ్డ రిజర్వాయర్‌కు ఈతకు వెళ్లాడు. ఈతకు దిగిన తరువాత స్పిల్‌వేకు కాస్తదూరంగా ఈదుకుంటూ వెళ్లిన విజయ్‌కుమార్‌కు ఆయాసం రావడంతో నీటిలో మునిగిపోయాడు. దీంతో తోటి వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో రిజర్వాయర్‌లో గాలింపు చర్య లు చేపట్టారు. సాయంత్రం 6.30 గంటలకు విజయ్ కుమార్ మృతదేహం లభించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమి త్తం కేజీహెచ్‌కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. విజయ్‌కుమార్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఆడుకునేందుకు వెళ్లి కానరాని లోకాలకు..

» ఏలేరు కాలువలో పడి మృతి చెందిన బాలుడు
» కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులు


చట్టి యశ్వంత్ మృతదేహం

ఉక్కుటౌన్‌షిప్, మే 24 (ఆంధ్రజ్యోతి): స్నేహితులతో క్రికెట్ ఆడుకుంటానని తల్లిదండ్రులకు చెప్పి ఇంటి నుంచి వెళ్లిన తమ కుమారుడు విగతజీవిగా మారడంతో వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. స్టీల్‌ప్లాంట్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అగనంపూడి సమీపంలోని శనివాడ ప్రాంతానికి చెందిన చట్టి పైడిరాజు కుమారుడు చట్టి యశ్వంత్ (13) శనివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడుకునేందుకు వెళ్తున్నానని తల్లిదండ్రులకు చెప్పి బయటకు వెళ్లాడు. అయితే యశ్వంత్ అగనంపూడి సమీపంలో గల ఏలేరు కాలువలో పడి మృతి చెందాడు. కాలువలోని నీటి ప్రవాహానికి మృతదేహం కేబీఆర్ రిజర్వాయర్ వద్దకు కొట్టుకు వచ్చింది. రిజర్వాయర్ వద్ద మృతదేహం ఉన్నట్టు గుర్తించిన సిబ్బంది స్టీల్‌ప్లాంట్ పోలీసులకు సమాచారం అందించారు. అయితే గుర్తు తెలియని విద్యార్థి మృతదేహంగా పోలీసులు తొలుత భావించారు. ఈ మేరకు మృతుని ఫొటోను వాట్సాప్ గ్రూపులో షేర్ చేశారు. ఇదిలావుండగా ఆడుకునేందుకు వెళ్లిన తమ కుమారుడు సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో యశ్వంత్ తండ్రి స్థానికంగా వాకబు చేశారు. ఈ క్రమంలో వాట్సాప్ గ్రూపులో యశ్వంత్ ఫొటో చూసిన తల్లిదండ్రులు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు.

కాగా ఎంతమంది ఆడుకునేందుకు వెళ్లారు, ప్రమాదవశాత్తు యశ్వంత్ కాలువలో జారిపడ్డాడా, మరే ఇతర కారణం ఏమైనా ఉందా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొవిడ్ జాగ్రత్తలపై విస్తృత ప్రచారం

» 22వ వార్డులో మాస్కులు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు


మాస్కులు పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ బొట్టా నీలిమ వెంకటరమణ, టీడీపీ ఇతర నేతలు

మద్దిలపాలెం, మే 24 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 22వ వార్డు పిఠాపురం కాలనీలో కొవిడ్ కేసు నమోదవడంతో స్థానిక టీడీపీ నాయకులు సహాయక చర్యలకు దిగారు. టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు బొట్టా వెంకటరమణ, మాజీ కార్పొరేటర్ బొట్టా నీలిమ ఆధ్వర్యంలో శనివారం వార్డు ప్రజలకు మాస్కులు పంపిణీ చేశారు. అంతేకాకుండా కోవిడ్ జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేపట్టారు.

పిఠాపురం కాలనీ జంక్షన్‌లో దాదాపు 4 వేల మాస్కులను పాదచారులు, ప్రయాణికులకు అందించారు. మాస్కులు అందించడమే కాకుండా వాటిని ధరింపజేశారు. ఈ సందర్భంగా బొట్టా వెంకటరమణ మాట్లాడుతూ 2019, డిసెంబర్‌లో విజృంభించిన కరోనా చేదు అనుభవాలు గుర్తు చేశారు. కరోనా బారిన పడి దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ఆస్పత్రుల పాలయ్యారన్నారు. అలాంటి మహమ్మారి ఆనవాళ్లు ఇప్పుడు పిఠాపురంకాలనీలో కనిపించడం ఆందోళన కలగిస్తోందన్నారు. అయితే మనమంతా అప్రమత్తంగా ఉంటే ఈ మహమ్మారి బారిన పడకుండా ఉండొచ్చని సూచించారు. ప్రభుత్వం సూచిస్తున్న జాగ్రత్తలు తు.చ. తప్పకుండా పాటించాలని కోరారు. మాస్కులు ధరించడమే కాకుండా కరచనాలు చేయడం, గుంపులుగా ఒకే చోట ఉండడం చేయకూడదన్నారు. జ్వరం, దగ్గు వంటి సమస్యలుంటే వెంటనే ఆస్పత్రికి సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దువ్వి స్వామి, ఒమ్మి అప్పారావు, డొక్కర శ్రీను, కె.ఆనంద్, పి.డేవిడ్, డి.రాజకుమార్, ఎస్.అప్పారావు, బి.గుణలక్ష్మి, తాతారావు, డి.రమణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన


రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ రామలక్ష్మి, పాల్గొన్న రాజశేఖర్, రాజేశ్, తదితరులు

ఆరిలోవ, మే 24 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 10వ వార్డు ఆదర్శనగర్ కొండవాలు ప్రాంతంలో రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.40 లక్షల జీవీఎంసీ నిధులతో ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, మద్దిల రాజేష్, సీహెచ్ శ్రీనివాస్, బూత్ కన్వీనర్లు, సంతోష్ కుమార్, మాస్కరావు, మొల్లి అప్పారావు, దొంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

● ఏస్ : లీలామహల్, శ్రీరామా, ఊర్వశి (కంచరపాలెం)సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), లిఖిత (శ్రీహరిపురం)
● మిషన్ ఇంపాజిబుల్ : జగదాంబ
● ఫైనల్ డెస్టినేషన్ : శారద
● నిశ్శబ్దప్రేమ : రమాదేవి, నరసింహ (గోపాలపట్నం),
● సింగిల్ : మెలోడి, శరత్, కామేశ్వరి, గోకుల్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), మోహిని (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
● శుభం: శ్రీకన్య, కిన్నెర, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), గణేష్ (తగరపువలస)
● హిట్3: రమాదేవి, సంగం, శ్రీరామ, గోకుల్, మౌర్య (గోపాలపట్నం), సీతారామయ్య (పరవాడ), తాతా (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 16, వంకాయలు (తెలుపు) 26, వంకాయలు (నలుపు) 36, బెండకాయలు 18, పచ్చిమిర్చి 26, కాకరకాయలు 34, బీరకాయలు 36, ఆనపకాయ 16, కాలీఫ్లవర్ 28, క్యాబేజి 16, క్యారెట్ 38 దొండకాయలు 18, బంగాళ దుంపలు 18, అరటికాయ (పె)9, మునక్కాడలు (కిలో) 54, అల్లం (పాతది)50, బరబాటి 26, ముల్లంగి 30, నిమ్మకాయలు (కిలో) 80, బద్దచిక్కుడు 40, దోసకాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 94, కీరదోస 34, కాప్సికమ్ 54, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 40 చిలగడ దుంపలు 38, కంద 64, దేముడు చిక్కుడు 64, గోరు చిక్కుడు 32, కూర పెండలం 26, బ్రకోలి 45 , నూల్‌కోల్ 34, పనస పొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్ర పెండలం 18, మామిడి అల్లం 56, బొప్పాయి 28, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	513
విజయనగరం	517
శ్రీకాకుళం	517

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	105
లైవ్ ధర	125
విత్ స్కిన్	220
స్కిన్‌లెస్	230

CLASSIFIEDS

ADMISSIONS
★ DDR College, Visakhapatnam. Best job guaranteed Bachelor & Diploma Courses. MPHW/GNM, DMLT/B.Sc. MLT, D.Anastesia, Dialysis, D.Cathlab, Physiotherapy. 30 yrs old campus, 100% Theory & Practicals, Practicals @ KGH, 100% Placements. Best College in Vizag. www.ddrgroupinstitutions.com. Phs: 8919624744, 9885194049 AJV_ 241264

CHANGE OF NAME
★ I, BANDI KISHORE, S/o. Bandi Ammiraju, resident of D.No.13-30-7/16, Dandu Bazar, Maharanipeta, Visakhapatnam. My surname was wrongly mentioned in my Son's SSC certificate as PREMA KISHORE instead of BANDI KISHORE. Henceforth I am being called as BANDI KISHORE S/o. Bandi Ammiraju, for all purposes.

CHANGE OF NAME
★ I, PUTTA VENKATA RAO (Old Name), S/o. Putta Bheemanna setty, resident of 55-1-212, Desapatrunipalem, Visakhapatnam. Change my name from PUTTA VENKATA RAO (Old Name) to PUTTA VENKATA RAMANA (New Name). Henceforth I am being called as PUTTA VENKATA RAMANA (New Name), for all purposes. AJV_ 242237

CHANGE OF NAME
★ I, MOHAMMAD FARAAZ VAZIR KHAN (Old Name), S/o. Kareem Mohammad Firoz Khan, resident of 1-42-33/2, Ramakrishna Nagar, Srikakulam. Change my name from MOHAMMAD FARAAZ VAZIR KHAN (Old Name) to VAZIR MOHAMMAD FARAAZ KHAN (New Name). Henceforth I am being called as VAZIR MOHAMMAD FARAAZ KHAN (New Name) for all purposes. AJV_ 242238

CHANGE OF NAME
★ I, TARAPATLA SUSHEELA (Old Name), W/o. Shivalanka Ramanamurthy, resident of 37-11-112, PRR Gardens, NGGO Col., Visakhapatnam. Change my name from TARAPATLA SUSHEELA (Old Name) to SHIVALANKA SUSILA (New Name). Henceforth I am being called as SHIVALANKA SUSILA (New Name), for all purposes. AJV_ 242239

CHANGE OF NAME
★ I, KOLAPARTHY CHARISHMA (Old Name), W/o. Kottana Raja Achutha Naidu, resident of 14-9-51, Sagi Subba Raju Veedhi, Gavarapalem, Anakapalle, A.P. Change my name from KOLAPARTHY CHARISHMA (Old Name) to KOLAPARTHY CHARISHMA DEVI MARIYAMMA (New Name). Henceforth I am being called as KOLAPARTHY CHARISHMA DEVI MARIYAMMA (New Name) W/o. Kottana Raja Achutha Naidu, for all purposes. AJV_ 242240

FLATS FOR SALE
★ Sujatha Nagar. Harsha Residency. 2 BHK, E&W, 1200 sft. Full Furnished, 80 ft. Road, Venkatadri Nagar. Cont.: 8764366909 AJV_241261
★ Newly Built 2 BHK Flats. East facing 1050 Sft. Near Marvel School, Bhanoji thota, Gajuwaka, VSP. Contact : 92345 79736. AJV_241259
★ 2 BHK 1225 Sft. and 1165 Sft., Flat for Sale. Sharada Enclave, Sandipini Nagar, Yendada. 100% Bank Loan available. Cont : 9493881443. AJV_241253
★ Dwarakanagar : 2 BHK Premium Flats N & E Facing. Ready to occupy, Nr. B.V.K. College, VSP & 3BHK Running Project Flats avail @ Pineapple Colony, VSP. Ph: 9542794669. AJV_241254

SPOKEN HINDI
» Learn Online / Offline Spoken Hindi / English, French & German within 30 Days. 100% Guarantee for all Ages. Free Demo. Cont : 98495 42456. AJB_102

PLOTS FOR SALE
VUDA Approved Plots
◆ 3388 Sq.yds N/W corner
◆ 267 Sq.yds (40x60) N/F at INS KALINGA, BHEEMELI
◆ 444.44 Sq.yds (80x50) N/F at INS KALINGA, BHEEMELI
◆ 300 Sq.yds (60x45) East Facing at P.M.PALEM
✆ 99891 56587, 98488 77544

PLOTS FOR SALE
★ Plot for urgent sale : Near Rama Narayan temple, Sarika village VZM 200 sqr yards S/Facing 12 Lakhs very Very Urgent Cell: 9492011364 AJV_242235
★ సింహపురి 179 sq.yds., S/F & పద్మవతి లేఅవుట్ 279 sq.yds., W/F & మధురవాడ పంచాయతీ 200 గ॥ S/F, అమ్మకం. డైరెక్ట్ పార్టీస్. సంప్ర॥ 8309494629 AJV_231200

TO-LET
★ పూర్ణా మార్కెట్ దుర్గాలమ్మ గుడి జంక్షన్ గ్రౌండ్ ఫ్లోర్ - షాపు (45x12 ft.), ఫస్ట్ ఫ్లోర్ - హౌస్ అద్దెకు కలదు. సంప్ర॥ 9292456413, 9949925718 AJV_241255

TO-LET COMMERCIAL
★ 6 Room Indp. Building suitable for Clinics / Doctor Chambers / Diagnostic Centre. Nr. Madhurawada Flyover, Opp. D-Mart, Krishna Nagar Road. Cont.: 9441249331, 9494671791 AJV_241256

HOUSE FOR SALE
» Gajuwaka, Chaitanya Nagar: North Facing, G+1 (2 BHK) Inde House Sale in 290 Sq.yards, 2 Car Parking. ✆ 82477 43887 / 94946 70679 AJB- 432
» Vijayanagaram, JNTU Jn. towards RK Township Near Orissa Daba, E/F, 222 Sq.Yards (33.3X60) 3 Bed room individual house for sale. full residential area. Vastu & Bank loan available. 9703116256. AJB_299

COMMERCIAL PLOT LEASE / SALE
300 Sq.yds. 45x60 N/W Corner. Both side 30F Road LRS. Approved 12x12 Room. Close to NH Lankelapalem.
Note : Not suitable for Residential
✆ 8519817366 8500562468

WANTED
★ కూర్మన్నపాలెం, దువ్వాడ రైల్వేస్టేషన్ రోడ్‌లో గల మా రెస్టారెంట్‌లో పనిచేయుటకు సౌత్ ఇండియా, నార్త్ ఇండియన్ చెఫ్, అసిస్టెంట్స్ & హెల్పర్స్ కావలెను సంప్ర॥ 9908827300. AJV_ 242234

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటి

For Advertisement Contact :
9963231176, 9966165093

కూటమి బీసీ సంఘం ఏర్పాటు


మాట్లాడుతున్న కన్వీనర్ సన్‌మూర్తి

సీతమ్మధార, మే 24 (ఆంధ్రజ్యోతి): కూటమి పార్టీలకు సంబంధించిన ప్రతినిధులతో బీసీ సంఘాన్ని ఏర్పాటు చేసినట్టు కన్వీనర్ సన్‌మూర్తి, కో-కన్వీనర్ బల్లా శంకర్, టి.శ్యామ్‌సుందర్ తెలిపారు. శనివారం సీతమ్మధారలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కులగణన విషయంలో కేంద్రం త్వరితగతిన తేదీ ప్రకటించాలని కోరారు. కులగణనకు ముందే పెండింగ్‌లో ఉన్న ఓబీసీ జాబితాకు కేంద్రం మోక్షం కలిగించాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఉత్తరాంధ్రకు చెందిన శిష్టకరణాలు, కళింగ వైశ్యులు, సొండీలు, ఆరవ, తూర్పు కాపులను ఓబీసీ జాబితాలో చేరుస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని కోరారు. ఓబీసీ ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వారు స్థిరపడేందుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ కులాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

పుష్కరాల బస్సు ప్రారంభం

ద్వారకాబస్‌స్టేషన్, మే 25 (ఆంధ్రజ్యోతి): సరస్వతి పుష్కరాల ప్రత్యేక బస్సును విశాఖ డిపోలో డీఎం గంగాధరరావు ప్రారంభించారు. ఈ బస్సు ద్వారకా బస్‌స్టేషన్, ఎన్ఏడీ కొత్తరోడ్డు, పాత గాజువాక కూడళ్లలో ప్రయాణికులను ఎక్కించుకుని తెలంగాణలోని సరస్వతి పుష్కరాల వద్దకు చేరుకుంటుంది. పుష్కరాలకు వెళ్లే ప్రయాణికుల డిమాండ్ ఉంటే ఆదివారం కూడా ప్రత్యేక బస్సులు నడుపుతామని గంగాధర్ పేర్కొన్నారు.

మంత్రులకు వినతి

మహారాణిపేట, మే 24 (ఆంధ్రజ్యోతి): పదోన్నతిలో లోపాలు సరిదిద్దాలని వార్డు విద్యాకార్యదర్శుల సభ్యులు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామిని అభ్యర్థించారు. శనివారం కలెక్టరేట్‌లో మంత్రులు అనిత, డోలాకు వినతిపత్రం అందజేశారు. కంప్యూటర్ సైన్స్ డిగ్రీ కనీస అర్హతగా నియమితులైనవారు కనీసం జూనియర్ అసిస్టెంట్ అయ్యే అవకాశాలు కూడా లేవని పేర్కొన్నారు.

బెదిరిస్తే భయపడే రోజులు పోయాయి

(5వ పేజీ తరువాయి)

బెదిరిస్తే భయపడే రోజులు పోయాయని, సమ్మె ఇంకా ఉధృతం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జోక్యం చేసుకొని ప్రధానమంత్రితో మాట్లాడి కార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్నారు. ఈ పోరాటంలో సీపీఎం వెన్నంటి ఉంటుందనీ, కార్మిక లోకమంతా ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ అధ్యక్షులు ఎం.జగ్గునాయుడు, సీపీఎం నాయకులు కె.లోకనాథం, ఏఐటీయూసీ జాతీయ నాయకులు డి. ఆదినారాయణ, కార్మిక నేతలు జె.అయోధ్యరామ్, ఎన్.రామారావు, గణపతిరెడ్డి, యు.రామస్వామి, పరందామయ్య, స్టీలు కాంట్రాక్టు లేబర్ యూనియన్ అఖిలపక్ష కార్మిక సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





దేశ సమగ్రతకు ఐక్యంగా ఉద్యమించాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు పిలుపు


సమైక్యత యాత్రలో పాల్గొన్న సీపీఎం నాయకులు, ప్రజలు, కళాకారులు

డాబాగార్డెన్స్, మే 24 (ఆంధ్రజ్యోతి): మతసామరస్యం, దేశ సమగ్రతకు ఐక్యంగా ఉద్యమించాలని, పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో 26 మంది ప్రాణాలు పోయి నేటికి నెల రోజులు కావస్తున్నా ఒక ఉగ్రవాదిని కూడా బీజేపీ ప్రభుత్వం పట్టుకోలేకపోయిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆర్టీసీ కాంప్లెక్స్ గురజాడ విగ్రహం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో సమైక్యత యాత్ర నిర్వహించారు. ముందుగా డప్పు కళాకారులు, చిన్నారుల కోలాటం, హిందూ, ముస్లిం, క్రిస్టియన్‌ల వేషధారణలతో భారతదేశ చిత్రపటాన్ని పట్టుకొని యాత్రలో ముందుకెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 'ఆపరేషన్ సిందూర' పేరుతో పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలను 22 నిమిషాలలో ధ్వంసం చేశామని మోదీ ప్రభుత్వం చెప్పుకున్నప్పటికీ దాడి చేసిన ఉగ్రవాదులను పట్టుకొని శిక్షించలేకపోయిందన్నారు. ఉగ్రవాదుల దాడులన్నీ దేశం ముక్తకంఠంతో ఖండించిన విషయాన్ని గుర్తుచేశారు. దేశ సమైక్యత, మత సామరస్యాన్ని కాపాడే విధంగా ఈ నెల 30 వరకు దేశ వ్యాప్తంగా ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు సమైక్యత యాత్ర చేపడుతున్నామన్నారు. సీపీఎం కార్యదర్శి ఎం.జగ్గునాయుడు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు కె.లోకనాథం, బి.పద్మ, జగన్, వి.కృష్ణారావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఎర్నిమాంబ ఆలయం వద్ద అన్నదానం


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

జ్ఞానాపురం, మే 24 (ఆంధ్రజ్యోతి): జ్ఞానాపురం, అచ్చియ్యమ్మపేట గ్రామస్థుల ఇలవేల్పు, సంతాన దేవతగా పూజలందుకునే ఎర్నిమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం ఆలయ ఈవో సురేష్‌బాబా పర్యవేక్షణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. అచ్చియ్యమ్మపేట, అల్లిపురం, జ్ఞానాపురం సహా దూర ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 5 వేల మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ముందుగా అలయ ట్రస్ట్ సభ్యులు, అర్చకులు శ్రీకాంత్,విజయమ్మలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రసాదాన్ని నివేదన చేశారు. అమ్మవారు శాకాంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన వార్డు అధ్యక్షుడు అంతోనీ శేఖర్, ట్రస్ట్ సభ్యులు చుక్కా శ్యామ్‌సుందర్, నారాయణరావు, గవర రమణ, ఆలయ సిబ్బంది ప్రసాద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మురళీనగర్‌లో నేడు ఉచిత వైద్యశిబిరం

మురళీనగర్, మే 24 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 50వ వార్డులోని మురళీనగర్ వాకర్స్‌క్లబ్ అధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తారు. వి డెంటల్ క్లినిక్ వైద్య సాయంతో ప్రజలకు అన్ని రకాల రుగ్మతలకు చికిత్స చేస్తారు. దంత సమస్యలతో పాటు చక్కెర వ్యాధి, అధిక రక్తపోటు, ఈసీజీ తదితర ఆరోగ్య పరీక్షలు చేపట్టనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు ఎస్.భానుప్రకాష్ తెలిపారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. వాకర్స్ కళా వేదిక ప్రాంగణంలో ఇందుకు ఏర్పాట్లు చేశారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా నెలలో ఒక రోజు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని క్లబ్ సభ్యులు పేర్కొన్నారు.

తప్పిపోయిన చిన్నారుల కోసం ఉచిత న్యాయ సహాయం



సమావేశంలో మాట్లాడుతున్న సన్యాసినాయుడు

మహారాణిపేట, మే 24 (ఆంధ్రజ్యోతి): తప్పిపోయిన చిన్నారుల విషయంలో న్యాయ సహాయం అందించడంపై ప్రజలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు సూచించారు. శనివారం విశాఖ జిల్లా లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సహకారంతో తప్పిపోయిన బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సన్యాసినాయుడు మాట్లాడుతూ పోలీసు స్టేషన్లలో అనుసంధానమై ఉన్న పారా లీగల్ వాలంటీర్ల ద్వారా తప్పిపోయిన బాలల కేసులలో అవసరమైన న్యాయ సహాయం, సలహాలు పొందవచ్చని తెలిపారు. ఆచూకీ తెలియని బాలల కోసం వారి తల్లిదండ్రులకు సంపూర్ణ న్యాయసహాయాన్ని జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఉచితంగా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి రామచంద్రరావు, ఏసీపీ డి.లక్ష్మణరావు, పీడీ కె.వి.రామలక్ష్మి పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో విశాఖ క్రీడాకారులకు పతకాలు


పతకాలు పొందిన క్రీడాకారులు

విశాఖపట్నం స్పోర్ట్సు, 24 (ఆంధ్రజ్యోతి): మలేషియాలో జరిగిన ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ టోర్నీలో వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ విశాఖ అథ్లెట్లు తొమ్మిది పతకాలు సాధించారు. మహిళల 67 ఏళ్ల విభాగంలో హెచ్.ఎం.సుజాత డిస్కస్ త్రో, షాట్‌పుట్ ఈవెంట్లలో స్వర్ణ పతకాలు సాధించారు. 55 ప్లస్ జావెలిన్ త్రోలో కె.మత్స్యకొండ స్వర్ణ పతకం కైవసం చేసుకున్నారు. కె.పూర్ణిమ 40 ప్లస్ కేటగిరీ డిస్కస్ త్రోలో రజతం, జావెలిన్ త్రోలో కాంస్య పతకం సాధించారు. పురుషుల విభాగంలో 35 ప్లస్ విభాగంలో 800 మీ., 1500 మీ. పరుగులో ఆర్.మంజునాథ్ స్వర్ణ పతకం సాధించగా, 40 ప్లస్ కేటగిరీలో జావెలిన్ త్రోలో కేబీవీ.ప్రసాద్ కాంస్య పతకం దక్కించుకున్నాడు. పతకాలు సాధించిన అథ్లెట్లను వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ విశాఖ ప్రతినిధులు అభినందించారు.

బుద్ధుని బోధనలు అనుసరణీయం


మాట్లాడుతున్న ప్రకాశరావు

సీతమ్మధార, మే 24 (ఆంధ్రజ్యోతి): 'ప్రపంచ శాంతికి బుద్ధుని బోధనలు' అనే అంశంపై ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడం సంస్థ శనివారం డాక్టర్ ఎల్‌బీ కళాశాల ఆవరణలోని గాంధీ సెంటర్ సెమినర్ హాల్‌లో సదస్సు నిర్వహించింది. చైర్మన్ నరవ ప్రకాశరావు అధ్యక్షతన తొలుత సర్వమత ప్రార్థనలు చేసి బుద్ధుని చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆచార్య వి.బాలమోహన్‌దాస్, డాక్టర్ మాటూరి శ్రీనివాస్, ఆచార్య పెద్దయ్యలు మాట్లాడుతూ బుద్ధుని బోధనల ఆచరణకు శ్రద్ధ చూపాలన్నారు. ప్రపంచ శాంతిని కాపాడేందుకు బుద్ధుని బోధనలు అనుసరణీయమన్నారు. డాక్టర్ కేవీఎస్ మూర్తి, ప్రభు, డాక్టర్ వీకే జోష్, ప్రజ్ఞానంద, నరసింహారావు, బాబూరావు రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ 42వ వార్డు అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఎన్నిక

అక్కయ్యపాలెం, మే 24 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ మహానాడు నేపథ్యంలో గ్రేటర్ 42వ వార్డు టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కన్నం వెంకట రమణారావు, ముక్కి రామకృష్ణలు ఎన్నికయ్యారు. పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో వారిని వార్డు కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని విశాఖ పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షుడు గండి బాబ్జి తెలిపారు. వారికి ఎన్నిక పత్రాన్ని అందజేశారు. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సీతంరాజు సుధాకర్, విశాఖ పార్లమెంటరీ టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అకిరెడ్డి జగదీష్, ఉత్తర నియోజకవర్గం నాయకుడు వెల్లంకి భరత్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముప్పాళ్ల శ్రీకృష్ణ, ఎంఎల్‌ఎన్ రావు, శ్రీదేవి, దువ్వి కాళీ ప్రసాద్, కుప్పిలి కుంతీదేవి, గట్టు సీత, శ్రీవేణి, జగదీశ్వరి పాల్గొన్నారు.

'కేంద్ర పెన్షనర్లపై ఉదాసీనత తగదు'



ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు

డాబాగార్డెన్స్, మే 24 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాలతో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఆడుకుంటోందని డిఫెన్స్ కమిటీ చైర్మన్ రెడ్డి వెంకటరావు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు చేసి పదవీ విరమణ పొందిన వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని శనివారం డాబాగార్డెన్స్ సీజీహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ప్లకార్డులు చేతపట్టుకొని కేంద్రం తీరును నిరసించారు. వెంకటరావు మాట్లాడుతూ ఏప్రిల్ చివరి వారం నుంచి పెన్షనర్లు వైద్య సేవలు పొందేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత నెల వరకు ఎన్ఐసీ మాడ్యూల్లో ఇస్తున్న వైద్య సేవలను సీ డాట్ సాఫ్ట్‌వేర్‌లోకి మార్చారని, కొత్తది సక్రమంగా పనిచేయకపోవడంతో వైద్య సేవలు పడకేశాయన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రశేఖరరావు మాట్లాడుతూ లబ్ధిదారుల వివరాలు ఆన్‌లైన్‌లో కనిపించకపోవడంతో ఆస్పత్రిలో చేరిన రోగులు లక్షలాది రూపాయల నగదు చెల్లించాల్సి వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఒ ఇన్‌చార్జ్ డా.శ్యామ్ కిషోర్, ఎంఆర్‌డీ రాజు, రామకృష్ణ, ఆర్.సత్యనారాయణ, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

దారి కాసిన మృత్యువు

- కారు ఢీకొని దివీస్ ఉద్యోగిని మృతి
- టైరు పంక్చర్ కావడంతో దూసుకువచ్చిన వాహనం
- సంగివలస వద్ద యువతి రోడ్డు దాటుతుండగా ప్రమాదం


తిరుమలదేవి (ఫైల్‌ఫొటో)

తగరపువలస, మే 24 (ఆంధ్రజ్యోతి) : విధి ఎప్పుడు, ఎవరిని ఏ రూపంలో కాటే స్తుందో తెలియదు. అందుకు ఈ సంఘటనే ఉదాహరణ. తగరపువలస జాతీయ రహదారిపై శనివారం ఉదయం కారు ఢీకొని యువతి మృతి చెందింది. ఏలూరు జిల్లా చాట్రాయి మండలంలోని ఎర్ర వానిగూడెం గ్రామానికి చెం దిన ఉప్పలపాటి తిరుమలదేవి (25) రెండేళ్లుగా దివీస్ కంపెనీలో పిడిఎస్‌సి విభాగంలో కెమిస్టుగా పనిచేస్తోంది. ఆమె తల్లిదండ్రులు లక్ష్మీనారాయణరాజు, రమణి, సోదరి ఎర్రవానిగూడెంలో ఉండగా, తిరుమలదేవి అదే కంపెనీలో పనిచేస్తున్న మరో ముగ్గురు యువతులతో కలిసి సంగివలస వద్ద అపార్టుమెంటులో అద్దెకు నివాసం ఉంటోంది. కుమార్తెను అంత దూరం ఉద్యోగానికి పంపించడానికి తల్లిదండ్రులు తొలుత ఒప్పుకోలేదు. తనలా ఉద్యోగం చేస్తున్న వారితో కలిసి ఉంటానని ఆమె చెప్పడంతో అంగీకరించారు. దివీస్ ఉద్యోగుల్లో కొందరు సొంత వాహనాల్లో విధులకు వెళుతుండగా, మరికొందరు బస్సుల్లో వెళ్తుంటారు. తిరుమలదేవితో పాటు ఆమె రూమేట్స్ ప్రతి రోజూ కంపెనీకి బస్సులో విధులకు వెళ్లి, వస్తుంటారు. శనివారం కూడా నలుగురు బస్సు కోసం సంగివలస కూడలికి వచ్చారు. వారు వచ్చేసరికి బస్సు వెళ్లిపోవడంతో డ్రైవర్‌కు ఫోన్ చేయగా, తాళ్లవలస నుంచి మళ్లీ వెనక్కి వస్తానని, అప్పటివరకు రోడ్డు దాటి వేచి ఉంచాలని చెప్పాడు. దీంతో నలుగురు అవతల రోడ్డు నుంచి ఇవతల రోడ్డుకు వస్తుండగా విశాఖ నుంచి శ్రీకాకుళం వెళుతున్న కారు టైరు పంక్చర్ కావడంతో డివైడర్‌ను ఢీకొట్టి ఇవతల వైపు రహదారిపైకి దూసుకువచ్చింది. అదే సమయంలో రోడ్డు దాటుతున్న తిరుమలదేవిని బలంగా ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు సీఐ తిరుమలరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వాట్సాప్‌లో రైస్‌కార్డు సేవలు

- కార్డులో మార్పుచేర్పులకు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు
- మొత్తం ఎనిమిది రకాల సేవలు అందుబాటులోకి
- కొత్త కార్డు కోసం ఆప్షన్ లేకపోవడంపై అసంతృప్తి

అమరావతి, మే 24 (ఆంధ్రజ్యోతి): రైస్ కార్డులో మార్పుచేర్పులు, ఇతర సేవలకు దరఖాస్తు చేసుకునేందుకు మనమిత్ర (వాట్సాప్ గవర్నెన్స్) సేవలు శనివారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. ఇందులో ఎనిమిది రకాల సేవలు ఉన్నప్పటికీ, ప్రధానంగా కొత్త రైస్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే ఆప్షన్ లేకపోవడంతో దరఖాస్తుదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇలా దరఖాస్తు చేయాలి...

మొబైల్ ఫోనులో 'మనమిత్ర' వాట్సాప్ చాట్‌లోకి వెళ్లి 'హాయ్' అని టైప్ చేస్తే 'సేవను ఎంచుకోండి' అని వస్తుంది. దానిని క్లిక్ చేస్తే 'పౌర సేవను ఎంచుకోండి' అనే బాక్స్‌లో 'సివిల్ సప్లయిస్ సేవలు'పై క్లిక్ చేయాలి. 'దీపం' స్థితి, రైస్ డ్రా స్థితి, రైస్ ఈకేవైసీ స్థితి, రైస్ కార్డు సమర్పణ, రైస్ కార్డులో సభ్యులను జోడించడం, రైస్ కార్డులో సభ్యులను తొలగించడం, తప్పుగా జోడించిన ఆధార్ సీడింగ్ సవరణ, రేషన్ కార్డ్ విభజన దరఖాస్తు.. అనే 8 రకాల సేవలు కనిపిస్తాయి. వీటిలో మీకు అవసరమైన సేవను ఎంపిక చేసుకుని.. వివరాలను పూరించడం ద్వారా వాట్సాప్ ద్వారానే దరఖాస్తు చేసుకోవచ్చు.

జాప్యాన్ని నివారించడానికే...

కొత్త రైస్ కార్డులతో పాటు ఇతర సేవల కోసం ఈ నెల 7 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అయితే భారీసంఖ్యలో దరఖాస్తులు వచ్చిపడుతుండటంతో ఒత్తిడి పెరిగి సర్వర్లు డౌన్ అయిపోవడం, ఇతర సాంకేతిక సమస్యలతో వాటిని ఆన్‌లైన్ చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో దరఖాస్తుదారులు సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్‌లో రైస్ కార్డు దరఖాస్తులు సమర్పించడానికి వీలుగా 'మనమిత్ర' (వాట్సాప్ గవర్నెన్స్) సేవలను ఈ నెల 15 నుంచే అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే సాంకేతికపరమైన కారణాలతో ఈ సేవలను ప్రకటించిన సమయానికి అందుబాటులోకి తీసుకురాలేకపోయారు. ఎట్టకేలకు శనివారం నుంచి వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా దరఖాస్తుదారులకు కొంత వెసులుబాటు కల్పించారు. అయితే ఇందులో కొత్త రైస్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేకపోవడంతో ఇలాంటి వారంతా తప్పనిసరిగా సచివాలయాలకు వెళ్లాల్సిందే.

ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

మహారాణిపేట, మే 24 (ఆంధ్రజ్యోతి): యూపీఎస్సీ ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. ఆదివారం ప్రిలిమ్స్ పరీక్ష జరగనుంది. ఏవీఎన్ కళాశాల, ప్రభుత్వ మహిళా కళాశాలతో పాటు వివిధ కేంద్రాల్లో ఏర్పాట్లను, అక్కడ ఇన్విజిలేషన్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షార్థులకు ఇబ్బంది కలగకుండా నిబంధనల ప్రకారం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.

ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌కు బాంబు బెదిరింపు

(5వ పేజీ తరువాయి)

సిట్టింగ్ (ఎస్-2) కోచ్‌లో సీటు నంబర్ 80 వద్ద అనుమానాస్పద బ్యాగ్‌ను రైల్వే పోలీసులు గుర్తించారు. వెంటనే బాంబు స్క్వాడ్ తమ వద్ద ఉన్న పరికరాలతో తనిఖీ చేయగా....ఆ బ్యాగ్‌లో బాంబు లేదని తేలింది. దీంతో పోలీసులు బ్యాగ్‌ను తెరిచి చూడగా దుస్తులు, నబ్బులు, ఆధార్‌కార్డు లభ్యమయ్యాయి. ఆధార్ కార్డులోని వివరాలను బట్టి ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రీరామ్ తివారీదిగా గుర్తించారు.

ప్రయాణికుల ఆందోళన

రైలు ఆగిన వెంటనే బాంబు, డాగ్ స్క్వాడ్‌లు, పోలీసు బలగాలు కోచ్‌లలోకి ప్రవేశించి సోదాలు నిర్వహిస్తున్న సమయంలో బాంబు బెదిరింపు వచ్చిందని తెలుసుకున్న ప్రయాణికులు ఆతృతకు లోనై .భయాందోళనతో లగేజీ పట్టుకుని స్టేషన్ బయటకు పరుగులు తీశారు.

సింహగిరి దుర్ఘటనపై పూర్తిస్థాయి విచారణ ఎప్పుడు?

(5వ పేజీ తరువాయి)

ముందుకు వెళ్లలేకపోతున్నారు. అదొక్కటే కాకుండా చందనోత్సవం నిర్వహణలో అనేక లోపాలు బయటపడ్డాయి. టికెట్ల విక్రయాలు, దేవస్థానం అధికారుల నిర్లక్ష్యం వంటి అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రతి ఏటా ఈ ఉత్సవం వైఫల్యాలపై ప్రభుత్వానికి నివేదికలు సమర్పించడం తప్పితే అటు నుంచి ఎటువంటి చర్యలు లేకపోవడంతో ఇక్కడి అధికారులు, సిబ్బందిలో భయం లేకుండా పోయింది. ఇప్పుడు కూడా గోడ కూలి ఏడుగురు మరణించడం వల్ల చర్యలు చేపట్టారే తప్ప ఉత్సవ నిర్వహణలో లోపాలకు సంబంధించి ఎటువంటి విచారణ జరగలేదు. చర్యలూ లేవు. ప్రభుత్వం తాత్కాలిక నివేదిక చర్యలతో ఆగిపోకుండా పూర్తి ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. చందనోత్సవం అంటే అధికారులు అత్యంత జాగ్రత్తగా పనిచేసేలా చర్యలు చేపట్టాల్సి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

రికార్డులు తిరగరాసేలా యోగా డే

(5వ పేజీ తరువాయి)

భీమిలి వరకు 26.5 కి.మీ. పొడవునా 127 కంపార్టుమెంట్లు ఏర్పాటుచేస్తున్నామని, ప్రతి చోట 1,000 మంది పాల్గొంటారన్నారు. అన్నిచోట్ల ఇన్‌చార్జి, 10 మంది వలంటీర్లు ఉంటారన్నారు. ప్రతిచోట చిన్న వేదిక, మైక్ సిస్టమ్, అభ్యాసకులు కనిపించేలా ఎల్ఈడీ స్క్రీన్లు పెడతామన్నారు. తొమ్మిది కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా, 18.5 కి.మీ పొడవున రోడ్డుకు ఒక వైపు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రధాన రహదారిపై 1.24 లక్షల మందిని, మరొక 25 అదనపు వేదికల్లో మిగిలిన వారిని భాగస్వామ్యం చేస్తామన్నారు. ఆర్గానిక్ బ్రేక్‌ఫాస్ట్ పెట్టేందుకు యోచిస్తున్నట్టు కలెక్టర్ వివరించారు. జిల్లాలో వివిధ యోగా అసోసియేషన్లతో సమన్వయం చేసుకుని మూడు దశల్లో శిక్షణ అందిస్తామని, ఇప్పటికే టీవోటీ, మాస్టర్ ట్రైనీలను గుర్తించామని, వారి ద్వారా మండల, గ్రామ స్థాయిల్లో శిక్షణ ఇస్తామన్నారు.

వర్షం వస్తే ప్రత్యామ్నాయంగా ఏయూలో వేదిక

ఒకవేళ జూన్ 21న వర్షం వస్తే కార్యక్రమం నిర్వహణకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ప్రధాని, గవర్నర్, సీఎం, మంత్రులు, ఇతర ప్రముఖులు పది వేల మంది యోగాసనాలు వేసేలా షెడ్లు వేస్తున్నామని, ఇవి జూన్ 12కల్లా అందుబాటులోకి వస్తాయన్నారు. వర్షం లేకపోతే వుడా పార్కు సర్కిల్ నుంచి చిన వాల్తేర్ రోడ్డు, ఏయూ అవుట్‌గేటు మార్గం గుండా ఇంజనీరింగ్ కళాశాలకు అనుసంధానం చేస్తామన్నారు. సమీక్షలో ప్రభుత్వ విప్‌లు పి.గణబాబు, వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పి.విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్‌సీడ్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జీ, ఎన్టీఆర్ వైద్యసేవా వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డీసీపీలు అజిత వేజెండ్ల, మేరీ ప్రశాంతి, డీఆర్వో భవానీశంకర్, ఆర్డీవోలు శ్రీలేఖ, సంగీత్ మాథుర్, నేవీ, కోస్టుగార్డు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనగనగా...

(5వ పేజీ తరువాయి)

పరిష్కారంగా నిపుణులు చెబుతున్నారు. పిల్లలను పక్కలో వేసుకుని మీరు చెప్పే కథలు వారిని మంచి నిద్రకు ఉపక్రమించేలా చేస్తాయని పేర్కొంటున్నారు.

ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌కు దూరంగా..

ఒకసారి పిల్లలను కథలకు అలవాటు చేస్తే ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అడిగేందుకు కూడా ఆసక్తి చూపించరు. పిల్లలకు చెప్పేందుకు అనుగుణమైన కథలను ప్రతిరోజూ ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ కథలు చెప్పడం రాకపోయినా యూట్యూబ్‌లో అనేక చానెల్స్ ప్రత్యేకంగా కథలను అందిస్తున్నాయి. కొన్ని బుక్స్ కూడా ఉన్నాయి. వీటిని విని లేదా చదివి పిల్లలకు చెప్పవచ్చు. ఒకవేళ చెప్పేంత తీరిక లేకపోతే పిల్లలను పక్కలో వేసుకుని ఆడియో స్పీకర్ ద్వారా వినిపించవచ్చు. అయితే, ఆ కథ వినే క్రమంలో పిల్లలకు వాటి గురించి విశ్లేషించి చెప్పడం అవసరం అని నిపుణులు చెబుతున్నారు.

ఈ సమస్యలకు పరిష్కారం

ప్రస్తుతం ఎంతోమంది పిల్లలు చిన్న వయసు నుంచే హైపర్‌గా రియాక్ట్ కావడం, ఒత్తిడికి గురికావడం, చిరాకు, కోపం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది తల్లిదండ్రులు, గురువులు చెప్పే మాట కూడా వినేందుకు ఆసక్తి చూపించరు. వద్దని వారించినా వినిపించుకోని స్థితిలో ఉన్నారు. కొందరు చిన్నారులు తినేందుకు కూడా ఆసక్తి చూపించరు. ఈ తరహా సమస్యలకు కథలు వినడం పరిష్కారమని నిపుణులు చెబుతున్నారు. ఏడాది వయసు నుంచే పిల్లలకు కథలను చెప్పడం అలవాటు చేయాలి.

నైపుణ్యాలను మెరుగుపరచడంలో దోహదం

కథలు అనేవి చిన్నారుల్లో అనేక నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు ఉపయోగపడతాయి. కథలు చదవడం వల్ల పిల్లలకు మేలు కలుగుతుంది. పిల్లల్లో ఆలోచనాత్మక, విశ్లేషణాత్మక శక్తి పెరగడంతోపాటు కొత్త విషయాన్ని తెలుసుకోవాలనే ఆసక్తి పెరుగుతుంది. కొన్ని కథల్లో ఉండే నీతి వారి జీవితాలపై ప్రభావాన్ని చూపిస్తుంది. పిల్లల్లో సానుకూల దృక్పథాన్ని పెంచడంలో కీలకంగా ఉంటాయి. అలాగే, మాట్లాడే తీరులో మార్పు వస్తుంది. వినే శక్తి, మంచి, చెడులను గుర్తించే సామర్థ్యం కథలతో పెరుగుతుంది. కథలు పట్ల ఆసక్తి పెరిగే చిన్నారులు ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌కు దూరంగా ఉంటారు. ఇది అనేక అనర్థాల నుంచి చిన్నారులను రక్షిస్తుంది. కాబట్టి, తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు ప్రతిరోజూ ఏదో ఒక కథను చెప్పాలి. ఇది వారి జీవితాన్ని మెరుగ్గా మలచేందుకు దోహదం చేస్తుంది.

- డాక్టర్ ముత్యాల బాలాజీ
మానసిక నిపుణులు

విశాఖ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేద్దాం

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోల బాలవీరాంజనేయస్వామి
- బీచ్ రోడ్డులో ఘనంగా యోగా మాసోత్సవం


మాట్లాడుతున్న మంత్రి బాలవీరాంజనేయ స్వామి

బీచ్ రోడ్డు, మే 24, (ఆంధ్రజ్యోతి) : విశాఖ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి అన్నారు. అంతర్జాతీయ యోగా మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఆర్కే బీచ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మందిని, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి 5 లక్షల మందిని వచ్చే నెల 21న విశాఖలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగస్వామ్యం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విశేషమైన గుర్తింపు కలిగిన మహా విశాఖ నగరం ప్రాశస్త్యాన్ని, విశిష్టతను, ఖ్యాతిని రెట్టింపు చేసేలా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అందరం కలిసికట్టుగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. యోగా ఎన్నో మానసిక రుగ్మతలకు సమస్యలకు విరుగుడు చూపిస్తుందన్నారు. అందరికీ మంచి ఆరోగ్యాన్ని అందించడానికి దోహదపడుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జూన్ 21న జరిగే ఈ మహోత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ విజయం ఒక్క విశాఖ, రాష్ట్రానికే కాదని,, దేశానికి ప్రపంచ స్థాయి రికార్డును అందించాలన్నారు.

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ యోగా అభ్యసనం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంగా సిద్ధిస్తుందన్నారు. మానసిక ఒత్తిడి, ఆందోళనలను తగ్గించడానికి యోగా చాలా ఉపయోగకరమన్నారు. యోగా ద్వారా కీళ్ళ నొప్పులు, వెన్ను నొప్పులు, మోకాళ్ల నొప్పులు మొదలైన వాటిని తగ్గించుకోవచ్చన్నారు. భారతీయ సంస్కృతిలో యోగా ఒక భాగమని, అదేవిధంగా జీవన విధానంలో భాగమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు గండి బాబ్జీ, డీఆర్వో భవానీశంకర్, డీసీపీ అజిత వేజేండ్ల, పోలీస్ అధికారులు, నేవల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఆర్కే బీచ్‌లో ఆసనాలు వేస్తున్న మంత్రి డోల వీరాంజనేయస్వామి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు


ఆసనాలు వేస్తున్న జిల్లా కలెక్టర్ హరింధరప్రసాద్, మంత్రులు అనిత, డోల బాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే గణబాబు


ఆసనాలు వేస్తున్న అధికారులు, మహిళలు

ఎన్నికల ప్రక్రియ సులభతరం కోసం సాఫ్ట్‌వేర్ రూపకల్పన

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని


సమావేశంలో మాట్లాడుతున్న నీలం సాహ్ని

వెంకోజీపాలెం, మే 24 (ఆంధ్రజ్యోతి) :ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రక్రియను సులభతరం చేసేందుకు ఎన్నికల నియమ నిబంధనలను ప్రకారం సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలు చేపడుతున్నట్టు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని తెలిపారు. శనివారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహించే ఎన్నికలు,ఓటర్ల నమోదు, ఓటర్ జాబితా తయారీ, సంబంధిత పోలింగ్ స్టేషన్లు, పోటీ చేసే అభ్యర్థుల వివరాలు, నామినేషన్ జాబితా, ఎన్నికలకు సంబంధిత ఇతర ప్రకియలను సులభతరం చేసేందుకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి వివరాలతో కూడిన సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్ వివరించి వాటిపై మరిన్ని సలహాలు, సూచనలను తీసుకునేందుకు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, పంచాయతీల ఎన్నికల నిర్వహణ నుంచి గురించి చర్చిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ క్రమంలో ముందుగా జీవీఎంసీలో సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనదన్నారు. ఇందుకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ ఆన్‌లైన్ అప్లికేషన్‌లో ఎన్నికలు నిర్వహించు ఎలక్షన్ కమిషనర్, సీడీఎంఏ, కమిషనర్లు, అధికారులు, సిబ్బంది, ఓటరు పోర్టల్, పోటీ చేసే అభ్యర్థుల పోర్టల్, లాగిన్, వినియోగించు ప్రక్రియ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరంగా తెలియజేశారు. ఈ సాఫ్ట్‌వేర్‌లో 1200 మందికి ఒక పోలింగ్ స్టేషన్ తయారీ, వివరాలు, రూట్ మ్యాప్ కేటాయింపు, ఓటరు లిస్టు తయారీ, ఓటరు, పోటీ చేయు అభ్యర్థులు స్వయంగా తన పేరును తెలుసుకోవచ్చని, ఓటరు డోర్ నెంబరు సవరణ, ఓటర్ వేకెన్సీ, చనిపోయిన, డిస్ క్వాలిఫై వివరాలు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలు, పోలింగ్ స్టేషన్ల వివరాలు, పోటీ చేయు అభ్యర్థుల పేర్లు, రిజర్వేషన్లు, ఎన్నికల గుర్తుల కేటాయింపు తదితర ఎన్నికలకు సంబంధించిన నిర్వహణ వివరాలు సులభతరం చేసేందుకు ఈ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి వల్ల ఎన్నికలు నిర్వహించు అధికారులకు, సిబ్బందికి ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సమయం వృథా కాకుండా అన్ని వివరాలను వెంటనే సులభంగా లభించే విధంగా సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. ఇందు కోసం సలహాలు, సూచనలను అధికారులను అడిగి తెలుసుకుని, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి జరిగే ప్రవేశపెట్టిన తర్వాత ఎన్నికల నిర్వహణను సంబంధిత కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, పంచాయతీలు నిర్వహించుకోవచ్చని ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలిపారు. అనంతరం సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన అప్లికేషన్ పూర్తి వివరాలను స్టేట్ ఎలక్షన్ కమిషన్ సెక్షన్ ఆఫీసర్ కేఎస్ కుమార్ పీపీటీ ద్వారా అధికారులకు వివరించారు. సమావేశలో జీవీఎంసీ అదను కమిషనర్లు డీవీ రమణ మూర్తి, ఎస్ఎస్ వర్మ, జోనల్ కమిషనర్లు, డీసీఆర్ ఎస్.శ్రీనివాస్, పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణారావు, సిటీ ప్లానరు ధనుంజయరెడ్డి, డీసీపీ రామ్మోహనరావు, అందరూ ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ నగర్ వీధులకు మోక్షం

- యూజీడీ కోసం తవ్వేసిన రోడ్లకు మరమ్మతు


వీధుల్లో నిర్మించిన రోడ్లు

మద్దిలపాలెం, మే 24 (ఆంధజ్యోతి) : గ్రేటర్ విశాఖ 22వ వార్డు నేతాజీ నగర్‌రోడ్డుకు మోక్షం లభించింది. ఇక్కడ భూగర్భ డ్రైనేజీ పనుల కోసం రోడ్లను తవ్వారు. పనులు పూర్తయినా తవ్వేసిన రోడ్లను మాత్రం సక్రమంగా వేయకుండా గోతులతో వదిలేశారు. దీనిపై 'అధ్వానంగా అండర్ డ్రైనేజీ పనులు' శీర్షికన కథనం 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురించడంతో అధికారులు స్పందించి రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. నేతాజీనగర్‌లోని మూడు సందుల్లో తవ్విన గోతులను పూడ్చారు. అంతే కాకుండా సీసీ రోడ్ల నిర్మాణం కూడా చేశారు. దీంతో నాలుగు నెలల నుంచి గోతుల రోడ్లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

'మైనారిటీల సంక్షేమానికి కృషి చేయాలి'

వెంకోజీపాలెం, మే 24 (ఆంధ్రజ్యోతి) : తూర్పు నియోజకవర్గంలో మైనారిటీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారికి అండగా ఉండాలని వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావును వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు, ఏక్యూజే కళాశాల అధినేత ఐహెచ్ ఫరూఖీ కోరారు. శనివారం ఎంఎంటీసీ కాలనీలోని మొల్లి అప్పారావు కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్ట్స్ కోర్సులకు ప్రాధాన్యం కల్పించాలి

- ఏయూ అతిథి అధ్యాపకులు సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎం.సురేష్ మీనన్

వెంకోజీపాలెం, మే 24 (ఆంధ్రజ్యోతి) : ఏయూలో ఆర్ట్స్ కళాశాలలో ఉన్న 20 విభాగాలు, 28 సబ్జెక్టులను అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని, వివక్ష చూపకూడదని, అతిథి అధ్యాపకులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఏయూ అతిథి అధ్యాపకులు సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎం.సురేష్ మీనన్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.

ఇంటర్మీడియేట్‌లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు రూ.27 వేలు వేతనాలు పెంచిన సందర్భంగా ఏయూలోని అతిథి అధ్యాపకులకు కూడా యూజీసీ నిబంధన ప్రకారం నెలవారీ జీతాలు ఇవ్వాలని కోరారు. అదే రకంగా గత సంవత్సరం సిక్స్‌మాన్ కమిటీతో ఇంటర్వ్యూ ఫేస్ చేసి సెలెక్ట్ అయిన అభ్యర్థులకు మళ్లీ ఇంటర్వ్యూలు చేస్తామనడం అన్యాయమన్నారు. యూనివర్సిటీలో జరిగిన అనేక అన్యాయాలు, అక్రమాలు, ఆర్థిక అవకతవకలపై సరైన విచారణ జరిపి అందరికీ న్యాయం జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత యూనివర్సిటీ అధికారులకు ఉందన్నారు. ఎడ్జన్ట్ ప్రొఫెసర్ అండ్ ప్రాక్టీస్ ప్రొఫెసర్లను కూడా నోటిఫికేషన్, ఇంటర్వ్యూ లేకుండా యూనివర్సిటీలో నెలకు రూ.80 వేలకు పైగా డ్రా చేస్తున్న వారిని కూడా వెనక్కి పంపాలని ఈ సందర్భంగా వర్సిటీ వర్గాలను కోరారు.

దృష్టి లోపం ఉన్నవారికి పథకాలు సక్రమంగా అందేలా చూడాలి

- ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నరసింహారావు



సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ నరసింహారావు

వెంకోజీపాలెం, మే 24 (ఆంధ్రజ్యోతి) : దృష్టి లోపం అత్యంత దురదృష్టకరమని ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ.నరసింహారావు అన్నారు. వికలాంగుల కోసం ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ, వారిలో చాలా మందికి అవగాహన లేకపోవడం, ఉన్నా ఇతరులపై ఆధారపడాల్సి రావడంతో దరఖాస్తు చేసే అవకాశం లేక ఎక్కువ మందికి ఆ పథకాల ఫలాలు అందే అవకాశం లేకుండా పోతోందదని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఏయూలోని సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఇంక్లూజన్ (సీఎస్ఎస్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ప్రొఫెసర్ నరసింహారావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనుగడలో అంధత్వం చాలా ఇబ్బందికరమన్నారు.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ), ఢిల్లీ ఆదేశాలమేరకు సీఎస్ఎస్ఐ డైరెక్టర్ డాక్టర్ పి.సుబ్బారావు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.సుబ్బారావు మాట్లాడుతూ నిరక్షరాస్యత, పథకాల గురించి అవగాహన లేకపోవడం వల్ల ప్రభుత్వ ప్రయోజనాలను పొందలేకపోతున్నారన్నారు. అంతేకాకుండా పేదలు, దృష్టి లోపం ఉన్న వ్యక్తులకు ప్రభుత్వం ప్రయోజనాలను పెంచాలని పేర్కొన్నారు. దృష్టిలోపం ఉన్నవారికి ప్రభుత్వం నెలకు రూ.6 వేలు మొత్తాన్ని సామాజిక పెన్షన్లుగా ఇస్తోందని, ఇది నలుగురు లేదా ఐదుగురు వ్యక్తుల కుటుంబాన్ని పోషించడానికి సరిపోదన్నారు. నగరంలో అధిక అద్దెలు చెల్లించాల్సి ఉంటుందని, దీంతో పెన్షన్‌లో ఎక్కువ భాగం అద్దెలకే సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వారు తమ రెండో అవసరాలను తీర్చుకోవడం కష్టమవుతోందన్నారు. దాదాపు 20 మంది దృష్టి లోపం ఉన్న వ్యక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారిలో ఐదుగురు గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు, ప్లస్ టూ (ఇంటర్మీడియేట్) ఉత్తీర్ణులు. వైకల్యం ఉన్నప్పటికీ సామాజిక పెన్షన్లు పొందడం లేదని, వారికి రేషన్ కార్డులు కూడా లేవన్నారు. నగరంలోని వీధులు, కూడళ్లలో పాటలు పాడటం ద్వారా తమ జీవనోపాధిని పొందుతున్నామని వారు తెలిపారు. విద్యార్హతలు ఉన్నప్పటికీ, అధిక పోటీ కారణంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేకపోతున్నామని వారు విచారం వ్యక్తం చేశారు. వికలాంగ ధ్రువీకరణ పత్రాల జారీ సరళతరం చేయాలని, రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని, ప్రభుత్వం ఇల్లు, ఇళ్ల స్థలాలను కేటాయించాలని, తమకు రేషన్ కార్డులు జారీ చేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

మహారాజా బ్యాంకుకు భారత్‌రత్న సహకారిత సమ్మాన్-2025 అవార్డు


అవార్డు అందుకుంటున్న మహారాజా బ్యాంక్ జనరల్ మేనేజర్ మురళీకృష్ణ వర్మ

విశాఖపట్నం, మే 25 (ఆంధ్రజ్యోతి): మహారాజా బ్యాంకుకు భారత్ రత్న సహకారిత సమ్మాన్-2025 అవార్డు లభించింది. అలాగే బెస్ట్ చైర్‌పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు, బెస్ట్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ (ఆంధ్రప్రదేశ్) అవార్డులు కూడా వరించాయి. ముంబైలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మహారాజా బ్యాంక్ జనరల్ మేనేజర్ ఎం.మురళీకృష్ణ వర్మ పాల్గొని ఈ అవార్డులను అందుకున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ సతీశ్ మరాతే, భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కమ్యూనికేషన్ అండ్ ఐటీ డైరెక్టర్ సుమణేశ్ జోషి, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ లక్ష్మీదాస్ చేతుల మీదుగా మురళీకృష్ణ వర్మ అవార్డులను అందుకున్నారు.

మేహాద్రిగెడ్డ రిజర్వాయర్‌లో ఈతకు దిగి వ్యక్తి మృతి


మృతుడు విజయ్‌కుమార్

గోపాలపట్నం, మే 24(ఆంధ్రజ్యోతి): మేహాద్రిగెడ్డ రిజర్వాయర్‌లో ఈతకు దిగి ఓ వ్యక్తి మృతి చెందాడు. పెందుర్తి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రహ్లాదపురానికి చెందిన దాసరి విజయ్‌కుమార్(41) కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేసేవాడు. శనివారం మధ్యాహ్నం స్నేహితులతో కలిసిన అతడు మేహాద్రిగెడ్డ రిజర్వాయర్‌కు ఈతకు వెళ్లాడు. ఈతకు దిగిన తరువాత స్పిల్‌వేకు కాస్తదూరంగా ఈదుకుంటూ వెళ్లిన విజయ్‌కుమార్‌కు ఆయాసం రావడంతో నీటిలో మునిగిపోయాడు. దీంతో తోటి వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో రిజర్వాయర్‌లో గాలింపు చర్య లు చేపట్టారు. సాయంత్రం 6.30 గంటలకు విజయ్ కుమార్ మృతదేహం లభించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమి త్తం కేజీహెచ్‌కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. విజయ్‌కుమార్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఆడుకునేందుకు వెళ్లి కానరాని లోకాలకు..

- ఏలేరు కాలువలో పడి మృతి చెందిన బాలుడు
- కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులు


చట్టి యశ్వంత్ మృతదేహం

ఉక్కుటౌన్‌షిప్, మే 24 (ఆంధ్రజ్యోతి): స్నేహితులతో క్రికెట్ ఆడుకుంటానని తల్లిదండ్రులకు చెప్పి ఇంటి నుంచి వెళ్లిన తమ కుమారుడు విగతజీవిగా మారడంతో వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. స్టీల్‌ప్లాంట్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అగనంపూడి సమీపంలోని శనివాడ ప్రాంతానికి చెందిన చట్టి పైడిరాజు కుమారుడు చట్టి యశ్వంత్ (13) శనివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడుకునేందుకు వెళ్తున్నానని తల్లిదండ్రులకు చెప్పి బయటకు వెళ్లాడు. అయితే యశ్వంత్ అగనంపూడి సమీపంలో గల ఏలేరు కాలువలో పడి మృతి చెందాడు. కాలువలోని నీటి ప్రవాహానికి మృతదేహం కేబీఆర్ రిజర్వాయర్ వద్దకు కొట్టుకు వచ్చింది. రిజర్వాయర్ వద్ద మృతదేహం ఉన్నట్టు గుర్తించిన సిబ్బంది స్టీల్‌ప్లాంట్ పోలీసులకు సమాచారం అందించారు. అయితే గుర్తు తెలియని విద్యార్థి మృతదేహంగా పోలీసులు తొలుత భావించారు. ఈ మేరకు మృతుని ఫొటోను వాట్సాప్ గ్రూపులో షేర్ చేశారు. ఇదిలావుండగా ఆడుకునేందుకు వెళ్లిన తమ కుమారుడు సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో యశ్వంత్ తండ్రి స్థానికంగా వాకబు చేశారు. ఈ క్రమంలో వాట్సాప్ గ్రూపులో యశ్వంత్ ఫొటో చూసిన తల్లిదండ్రులు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు.

కాగా ఎంతమంది ఆడుకునేందుకు వెళ్లారు, ప్రమాదవశాత్తు యశ్వంత్ కాలువలో జారిపడ్డాడా, మరే ఇతర కారణం ఏమైనా ఉందా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొవిడ్ జాగ్రత్తలపై విస్తృత ప్రచారం

- 22వ వార్డులో మాస్కులు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు


మాస్కులు పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ బొట్టా నీలిమ వెంకటరమణ, టీడీపీ ఇతర నేతలు

మద్దిలపాలెం, మే 24 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 22వ వార్డు పిఠాపురం కాలనీలో కొవిడ్ కేసు నమోదవడంతో స్థానిక టీడీపీ నాయకులు సహాయక చర్యలకు దిగారు. టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు బొట్టా వెంకటరమణ, మాజీ కార్పొరేటర్ బొట్టా నీలిమ ఆధ్వర్యంలో శనివారం వార్డు ప్రజలకు మాస్కులు పంపిణీ చేశారు. అంతేకాకుండా కోవిడ్ జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేపట్టారు.

పిఠాపురం కాలనీ జంక్షన్‌లో దాదాపు 4 వేల మాస్కులను పాదచారులు, ప్రయాణికులకు అందించారు. మాస్కులు అందించడమే కాకుండా వాటిని ధరింపజేశారు. ఈ సందర్భంగా బొట్టా వెంకటరమణ మాట్లాడుతూ 2019, డిసెంబర్‌లో విజృంభించిన కరోనా చేదు అనుభవాలు గుర్తు చేశారు. కరోనా బారిన పడి దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ఆస్పత్రుల పాలయ్యారన్నారు. అలాంటి మహమ్మారి ఆనవాళ్లు ఇప్పుడు పిఠాపురంకాలనీలో కనిపించడం ఆందోళన కలగిస్తోందన్నారు. అయితే మనమంతా అప్రమత్తంగా ఉంటే ఈ మహమ్మారి బారిన పడకుండా ఉండొచ్చని సూచించారు. ప్రభుత్వం సూచిస్తున్న జాగ్రత్తలు తు.చ. తప్పకుండా పాటించాలని కోరారు. మాస్కులు ధరించడమే కాకుండా కరచనాలు చేయడం, గుంపులుగా ఒకే చోట ఉండడం చేయకూడదన్నారు. జ్వరం, దగ్గు వంటి సమస్యలుంటే వెంటనే ఆస్పత్రికి సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దువ్వి స్వామి, ఒమ్మి అప్పారావు, డొక్కర శ్రీను, కె.ఆనంద్, పి.డేవిడ్, డి.రాజకుమార్, ఎస్.అప్పారావు, బి.గుణలక్ష్మి, తాతారావు, డి.రమణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన


రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ రామలక్ష్మి, పాల్గొన్న రాజశేఖర్, రాజేశ్, తదితరులు

ఆరిలోవ, మే 24 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 10వ వార్డు ఆదర్శనగర్ కొండవాలు ప్రాంతంలో రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.40 లక్షల జీవీఎంసీ నిధులతో ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, మద్దిల రాజేష్, సీహెచ్ శ్రీనివాస్, బూత్ కన్వీనర్లు, సంతోష్ కుమార్, మాస్కరావు, మొల్లి అప్పారావు, దొంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **ఏస్** : లీలామహల్, శ్రీరామా, ఊర్వశి (కంచరపాలెం)సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), లిఖిత (శ్రీహరిపురం)
- **మిషన్ ఇంపాజిబుల్** : జగదాంబ
- **ఫైనల్ డెస్టినేషన్** : శారద
- **నిశ్శబ్దప్రేమ** : రమాదేవి, నరసింహ (గోపాలపట్నం),
- **సింగిల్** : మెలోడి, శరత్, కామేశ్వరి, గోకుల్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), మోహిని (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **శుభం**: శ్రీకన్య, కిన్నెర, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), గణేష్ (తగరపువలస)
- **హిట్3**: రమాదేవి, సంగం, శ్రీరామ, గోకుల్, మౌర్య (గోపాలపట్నం), సీతారామయ్య (పరవాడ), తాతా (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 16, వంకాయలు (తెలుపు) 26, వంకాయలు (నలుపు) 36, బెండకాయలు 18, పచ్చిమిర్చి 26, కాకరకాయలు 34, బీరకాయలు 36, ఆనపకాయ 16, కాలీఫ్లవర్ 28, క్యాబేజి 16, క్యారెట్ 38 దొండకాయలు 18, బంగాళ దుంపలు 18, అరటికాయ (పె)9, మునక్కాడలు (కిలో) 54, అల్లం (పాతది)50, బరబాటి 26, ముల్లంగి 30, నిమ్మకాయలు (కిలో) 80, బద్ధచిక్కుడు 40, దోసకాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 94, కీరదోస 34, కాప్సికమ్ 54, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 40 చిలగడదుంపలు 38, కంద 64, దేముడు చిక్కుడు 64, గోరు చిక్కుడు 32, కూర పెండలం 26, బ్రకోలి 45 , నూల్‌కోల్ 34, పనస పొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్ర పెండలం 18, మామిడి అల్లం 56, బొప్పాయి 28, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్)	
(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	513
విజయనగరం	517
శ్రీకాకుళం	517

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	105
లైవ్ ధర	125
విత్ స్కిన్	220
స్కిన్‌లెస్	230

CLASSIFIEDS

ADMISSIONS

★ DDR College, Visakhapatnam. Best job guaranteed Bachelor & Diploma Courses. MPHW/GNM, DMLT/B.Sc. MLT, D.Anastesia, Dialysis, D.Cathlab, Physiotherapy. 30 yrs old campus, 100% Theory & Practicals, Practicals @ KGH, 100% Placements. Best College in Vizag. www.ddrgroupinstitutions.com. Phs: 8919624744, 9885194049
AJV_ 241264

PLOTS FOR SALE

VUDA Approved Plots
- 3388 Sq.yds N/W corner
- 267 Sq.yds (40x60) N/F at INS KALINGA, BHEEMELI
- 444.44 Sq.yds (80x50) N/F at INS KALINGA, BHEEMELI
- 300 Sq.yds (60x45) East Facing at P.M.PALEM

99891 56587, 98488 77544

CHANGE OF NAME

★ I, BANDI KISHORE, S/o. Bandi Ammiraju, resident of D.No.13-30-7/16, Dandu Bazar, Maharanipeta, Visakhapatnam. My surname was wrongly mentioned in my Son's SSC certificate as PREMA KISHORE instead of BANDI KISHORE. Henceforth I am being called as BANDI KISHORE S/o. Bandi Ammiraju, for all purposes.

PLOTS FOR SALE

★ Plot for urgent sale : Near Rama Narayan temple, Sarika village VZM 200 sqr yards S/Facing 12 Lakhs very Very Urgent Cell: 9492011364
AJV_242235

★ సింహపురి 179 sq.yds., S/F & పద్మవతి లేఅవుట్ 279 sq.yds., W/F & మధురవాడ పంచాయతీ 200 గ॥ S/F, అమ్మకం. డైరెక్ట్ పార్టీస్. సంప్ర॥ 8309494629
AJV_231200

CHANGE OF NAME

★ I, PUTTA VENKATA RAO (Old Name), S/o. Putta Bheemanna setty, resident of 55-1-212, Desapatrunipalem, Visakhapatnam. Change my name from PUTTA VENKATA RAO (Old Name) to PUTTA VENKATA RAMANA (New Name). Henceforth I am being called as PUTTA VENKATA RAMANA (New Name), for all purposes.
AJV_ 242237

TO-LET

★ పూర్ణా మార్కెట్ దుర్గాలమ్మ గుడి జంక్షన్ గ్రౌండ్ ఫ్లోర్ - షాపు (45x12 ft.), ఫస్ట్ ఫ్లోర్ - హౌస్ అద్దెకు కలదు. సంప్ర॥ 9292456413, 9949925718
AJV_241255

CHANGE OF NAME

★ I, MOHAMMAD FARAAZ VAZIR KHAN (Old Name), S/o. Kareem Mohammad Firoz Khan, resident of 1-42-332, Ramakrishna Nagar, Srikakulam. Change my name from MOHAMMAD FARAAZ VAZIR KHAN (Old Name) to VAZIR MOHAMMAD FARAAZ KHAN (New Name). Henceforth I am being called as VAZIR MOHAMMAD FARAAZ KHAN (New Name) for all purposes.
AJV_ 242238

TO-LET COMMERCIAL

★ 6 Room Indp. Building suitable for Clinics / Doctor Chambers / Diagnostic Centre. Nr. Madhurawada Flyover, Opp. D-Mart, Krishna Nagar Road. Cont.: 9441249331, 9494671791
AJV_241256

CHANGE OF NAME

★ I, TARAPATLA SUSHEELA (Old Name), W/o. Shivalanka Ramanamurthy, resident of 37-11-112, PRR Gardens, NGGO Col., Visakhapatnam. Change my name from TARAPATLA SUSHEELA (Old Name) to SHIVALANKA SUSILA (New Name). Henceforth I am being called as SHIVALANKA SUSILA (New Name), for all purposes.
AJV_ 242239

HOUSE FOR SALE

» Gajuwaka, Chaitanya Nagar: North Facing, G+1 (2 BHK) Inde House Sale in 290 Sq.yards, 2 Car Parking. ✆ 82477 43887 / 94946 70679
AJB- 432

» Vijayanagaram, JNTU Jn. towards RK Township Near Orissa Daba, E/F, 222 Sq.Yards (33.3X60) 3 Bed room individual house for sale. full residential area. Vastu & Bank loan available. 9703116256.
AJB_299

CHANGE OF NAME

★ I, KOLAPARTHY CHARISHMA (Old Name), W/o. Kottana Raja Achutha Naidu, resident of 14-9-51, Sagi Subba Raju Veedhi, Gavarapalem, Anakapalle, A.P. Change my name from KOLAPARTHY CHARISHMA (Old Name) to KOLAPARTHY CHARISHMA DEVI MARIYAMMA (New Name). Henceforth I am being called as KOLAPARTHY CHARISHMA DEVI MARIYAMMA (New Name) W/o. Kottana Raja Achutha Naidu, for all purposes.
AJV_ 242240

COMMERCIAL PLOT LEASE / SALE

300 Sq.yds. 45x60 N/W Corner. Both side 30F Road LRS. Approved 12x12 Room. Close to NH Lankelapalem.
Note : Not suitable for Residential
✆ 8519817366 8500562468

FLATS FOR SALE

★ Sujatha Nagar. Harsha Residency. 2 BHK, E&W, 1200 sft. Full Furnished, 80 ft. Road, Venkatadri Nagar. Cont.: 8764366909
AJV_241261

★ Newly Built 2 BHK Flats. East facing 1050 Sft. Near Marvel School, Bhanoji thota, Gajuwaka, VSP. Contact : 92345 79736.
AJV_241259

★ 2 BHK 1225 Sft. and 1165 Sft., Flat for Sale. Sharada Enclave, Sandipini Nagar, Yendada. 100% Bank Loan available. Cont : 9493881443.
AJV_241253

★ Dwarakanagar : 2 BHK Premium Flats N & E Facing. Ready to occupy, Nr. B.V.K. College, VSP & 3BHK Running Project Flats avail @ Pineapple Colony, VSP. Ph: 9542794669.
AJV_241254

WANTED

★ కూర్మన్నపాలెం, దువ్వాడ రైల్వేస్టేషన్ రోడ్‌లో గల మా రెస్టారెంట్‌లో పనిచేయుటకు సౌత్ ఇండియా, నార్త్ ఇండియన్ చెఫ్, అసిస్టెంట్స్ & హెల్పర్స్ కావలెను సంప్ర॥ 9908827300.
AJV_ 242234

SPOKEN HINDI

» Learn Online / Offline Spoken Hindi / English, French & German within 30 Days. 100% Guarantee for all Ages. Free Demo. Cont : 98495 42456.
AJB_102

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

For Advertisement Contact :
9963231176, 9966165093

కూటమి బీసీ సంఘం ఏర్పాటు



మాట్లాడుతున్న కన్వీనర్ సన్‌మూర్తి

సీతమ్మధార, మే 24 (ఆంధ్రజ్యోతి): కూటమి పార్టీలకు సంబంధించిన ప్రతినిధులతో బీసీ సంఘాన్ని ఏర్పాటు చేసినట్టు కన్వీనర్ సన్‌మూర్తి, కో-కన్వీనర్ బల్లా శంకర్, టి.శ్యామ్‌సుందర్ తెలిపారు. శనివారం సీతమ్మధారలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కులగణన విషయంలో కేంద్రం త్వరితగతిన తేదీ ప్రకటించాలని కోరారు. కులగణనకు ముందే పెండింగ్‌లో ఉన్న ఓబీసీ జాబితాకు కేంద్రం మోక్షం కలిగించాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఉత్తరాంధ్రకు చెందిన శిష్టకరణాలు, కళింగ వైశ్యులు, సొండీలు, ఆరవ, తూర్పు కాపులను ఓబీసీ జాబితాలో చేరుస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని కోరారు. ఓబీసీ ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వారు స్థిరపడేందుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ కులాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

పుష్కరాల బస్సు ప్రారంభం

ద్వారకాబస్‌స్టేషన్, మే 25 (ఆంధ్రజ్యోతి): సరస్వతి పుష్కరాల ప్రత్యేక బస్సును విశాఖ డిపోలో డీఎం గంగాధరరావు ప్రారంభించారు. ఈ బస్సు ద్వారకా బస్‌స్టేషన్, ఎన్‌ఏడీ కొత్తరోడ్డు, పాత గాజువాక కూడళ్లలో ప్రయాణికులను ఎక్కించుకుని తెలంగాణలోని సరస్వతి పుష్కరాల వద్దకు చేరుకుంటుంది. పుష్కరాలకు వెళ్లే ప్రయాణికుల డిమాండ్ ఉంటే ఆదివారం కూడా ప్రత్యేక బస్సులు నడుపుతామని గంగాధర్ పేర్కొన్నారు.

మంత్రులకు వినతి

మహారాణిపేట, మే 24 (ఆంధ్రజ్యోతి): పదోన్నతిలో లోపాలు సరిదిద్దాలని వార్డు విద్యాకార్యదర్శుల సభ్యులు జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామిని అభ్యర్థించారు. శనివారం కలెక్టరేట్‌లో మంత్రులు అనిత, డోలాకు వినతిపత్రం అందజేశారు. కంప్యూటర్ సైన్స్ డిగ్రీ కనీస అర్హతగా నియమితులైనవారు కనీసం జూనియర్ అసిస్టెంట్ అయ్యే అవకాశాలు కూడా లేవని పేర్కొన్నారు.

బెదిరిస్తే భయపడే రోజులు పోయాయి

(5వ పేజీ తరువాయి)

బెదిరిస్తే భయపడే రోజులు పోయాయని, సమ్మె ఇంకా ఉధృతం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జోక్యం చేసుకొని ప్రధానమంత్రితో మాట్లాడి కార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్నారు. ఈ పోరాటంలో సీపీఎం వెన్నంటి ఉంటుందనీ, కార్మిక లోకమంతా ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ అధ్యక్షులు ఎం.జగ్గునాయుడు, సీపీఎం నాయకులు కె.లోకనాథం, ఏఐటీయూసీ జాతీయ నాయకులు డి. ఆదినారాయణ, కార్మిక నేతలు జె.అయోధ్యరామ్, ఎన్.రామారావు, గణపతిరెడ్డి, యు.రామస్వామి, పరందామయ్య, స్టీలు కాంట్రాక్టు లేబర్ యూనియన్ అఖిలపక్ష కార్మిక సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రతకు ఐక్యంగా ఉద్యమించాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు పిలుపు



సమైక్యత యాత్రలో పాల్గొన్న సీపీఎం నాయకులు, ప్రజలు, కళాకారులు

డాబాగార్డెన్స్ మే 24 (ఆంధ్రజ్యోతి): మతసామరస్యం, దేశ సమగ్రతకు ఐక్యంగా ఉద్యమించాలని, పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో 26 మంది ప్రాణాలు పోయి నేటికి నెల రోజులు కావస్తున్నా ఒక ఉగ్రవాదిని కూడా బీజేపీ ప్రభుత్వం పట్టుకోలేకపోయిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆర్టీసీ కాంప్లెక్స్ గురజాడ విగ్రహం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో సమైక్యత యాత్ర నిర్వహించారు. ముందుగా డప్పు కళాకారులు, చిన్నారుల కోలాటం, హిందూ, ముస్లిం, క్రిస్టియన్‌ల వేషధారణలతో భారతదేశ చిత్రపటాన్ని పట్టుకొని యాత్రలో ముందుకెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 'ఆపరేషన్ సిందూర' పేరుతో పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలను 22 నిమిషాలలో ధ్వంసం చేశామని మోదీ ప్రభుత్వం చెప్పుకున్నప్పటికీ దాడి చేసిన ఉగ్రవాదులను పట్టుకొని శిక్షించలేకపోయిందన్నారు. ఉగ్రవాదుల దాడులన్నీ దేశం ముక్తకంఠంతో ఖండించిన విషయాన్ని గుర్తుచేశారు. దేశ సమైక్యత, మత సామరస్యాన్ని కాపాడే విధంగా ఈ నెల 30 వరకు దేశ వ్యాప్తంగా ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు సమైక్యత యాత్ర చేపడుతున్నామన్నారు. సీపీఎం కార్యదర్శి ఎం.జగ్గునాయుడు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు కె.లోకనాథం, బి.పద్మ, జగన్, వి.కృష్ణారావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఎర్నిమాంబ ఆలయం వద్ద అన్నదానం



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

జ్ఞానాపురం, మే 24 (ఆంధ్రజ్యోతి): జ్ఞానాపురం, అచ్చియ్యమ్మపేట గ్రామస్థుల ఇలవేల్పు, సంతాన దేవతగా పూజలందుకునే ఎర్నిమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం ఆలయ ఈవో సురేష్‌బాబా పర్యవేక్షణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. అచ్చియ్యమ్మపేట, అల్లిపురం, జ్ఞానాపురం సహా దూర ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 5 వేల మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ముందుగా అలయ ట్రస్ట్ సభ్యులు, అర్చకులు శ్రీకాంత్,విజయమ్మలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రసాదాన్ని నివేదన చేశారు. అమ్మవారు శాకాంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన వార్డు అధ్యక్షుడు అంతోనీ శేఖర్, ట్రస్ట్ సభ్యులు చుక్కా శ్యామ్‌సుందర్, నారాయణరావు, గవర రమణ, ఆలయ సిబ్బంది ప్రసాద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మురళీనగర్‌లో నేడు ఉచిత వైద్యశిబిరం

మురళీనగర్, మే 24 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 50వ వార్డులోని మురళీనగర్ వాకర్స్‌క్లబ్ అధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తారు. వి డెంటల్ క్లినిక్ వైద్య సాయంతో ప్రజలకు అన్ని రకాల రుగ్మతలకు చికిత్స చేస్తారు. దంత సమస్యలతో పాటు చక్కెర వ్యాధి, అధిక రక్తపోటు, ఈసీజీ తదితర ఆరోగ్య పరీక్షలు చేపట్టనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు ఎస్.భానుప్రకాష్ తెలిపారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. వాకర్స్ కళా వేదిక ప్రాంగణంలో ఇందుకు ఏర్పాట్లు చేశారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా నెలలో ఒక రోజు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని క్లబ్ సభ్యులు పేర్కొన్నారు.

తప్పిపోయిన చిన్నారుల కోసం ఉచిత న్యాయ సహాయం



సమావేశంలో మాట్లాడుతున్న సన్యాసినాయుడు

మహారాణిపేట, మే 24 (ఆంధ్రజ్యోతి): తప్పిపోయిన చిన్నారుల విషయంలో న్యాయ సహాయం అందించడంపై ప్రజలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు సూచించారు. శనివారం విశాఖ జిల్లా లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సహకారంతో తప్పిపోయిన బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సన్యాసినాయుడు మాట్లాడుతూ పోలీసు స్టేషన్లలో అనుసంధానమై ఉన్న పారా లీగల్ వాలంటీర్ల ద్వారా తప్పిపోయిన బాలల కేసులలో అవసరమైన న్యాయ సహాయం, సలహాలు పొందవచ్చని తెలిపారు. ఆచూకీ తెలియని బాలల కోసం వారి తల్లిదండ్రులకు సంపూర్ణ న్యాయసహాయాన్ని జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఉచితంగా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి రామచంద్రరావు, ఏసీపీ డి.లక్ష్మణరావు, పీడీ కె.వి.రామలక్ష్మి పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో విశాఖ క్రీడాకారులకు పతకాలు



పతకాలు పొందిన క్రీడాకారులు

విశాఖపట్నం స్పోర్ట్సు, 24 (ఆంధ్రజ్యోతి): మలేషియాలో జరిగిన ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ టోర్నీలో వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ విశాఖ అథ్లెట్లు తొమ్మిది పతకాలు సాధించారు. మహిళల 67 ఏళ్ల విభాగంలో హెచ్.ఎం.సుజాత డిస్కస్ త్రో, షాట్‌పుట్ ఈవెంట్లలో స్వర్ణ పతకాలు సాధించారు. 55 ప్లస్ జావెలిన్ త్రోలో కె.మత్స్యకొండ స్వర్ణ పతకం కైవసం చేసుకున్నారు. కె.పూర్ణిమ 40 ప్లస్ కేటగిరీ డిస్కస్ త్రోలో రజతం, జావెలిన్ త్రోలో కాంస్య పతకం సాధించారు. పురుషుల విభాగంలో 35 ప్లస్ విభాగంలో 800 మీ., 1500 మీ. పరుగులో ఆర్.మంజునాథ్ స్వర్ణ పతకం సాధించగా, 40 ప్లస్ కేటగిరీలో జావెలిన్ త్రోలో కేటీవీ.ప్రసాద్ కాంస్య పతకం దక్కించుకున్నాడు. పతకాలు సాధించిన అథ్లెట్లను వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ విశాఖ ప్రతినిధులు అభినందించారు.

బుద్ధుని బోధనలు అనుసరణీయం



మాట్లాడుతున్న ప్రకాశరావు

సీతమ్మధార, మే 24 (ఆంధ్రజ్యోతి): 'ప్రపంచ శాంతికి బుద్ధుని బోధనలు' అనే అంశంపై ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడం సంస్థ శనివారం డాక్టర్ ఎల్‌బీ కళాశాల ఆవరణలోని గాంధీ సెంటర్ సెమినర్ హాల్‌లో సదస్సు నిర్వహించింది. చైర్మన్ నరవ ప్రకాశరావు అధ్యక్షతన తొలుత సర్వమత ప్రార్థనలు చేసి బుద్ధుని చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆచార్య వి.బాలమోహన్‌దాస్, డాక్టర్ మాటూరి శ్రీనివాస్, ఆచార్య పెద్దయ్యలు మాట్లాడుతూ బుద్ధుని బోధనల ఆచరణకు శ్రద్ధ చూపాలన్నారు. ప్రపంచ శాంతిని కాపాడేందుకు బుద్ధుని బోధనలు అనుసరణీయమన్నారు. డాక్టర్ కేవీఎస్ మూర్తి, ప్రభు, డాక్టర్ పీకే జోష్, ప్రజ్ఞానంద, నరసింహారావు, బాబూరావు రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ 42వ వార్డు అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఎన్నిక

అక్కయ్యపాలెం, మే 24 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ మహానాడు నేపథ్యంలో గ్రేటర్ 42వ వార్డు టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కన్నం వెంకట రమణారావు, ముక్కి రామకృష్ణలు ఎన్నికయ్యారు. పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో వారిని వార్డు కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని విశాఖ పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షుడు గండి బాబ్జి తెలిపారు. వారికి ఎన్నిక పత్రాన్ని అందజేశారు. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సీతంరాజు సుధాకర్, విశాఖ పార్లమెంటరీ టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అకిరెడ్డి జగదీష్, ఉత్తర నియోజకవర్గం నాయకుడు వెల్లంకి భరత్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముప్పాళ్ల శ్రీకృష్ణ, ఎంఎల్ఎన్ రావు, శ్రీదేవి, దువ్వి కాశీ ప్రసాద్, కుప్పిలి కుంతీదేవి, గట్టు సీత, శ్రీవేణి, జగదీశ్వరి పాల్గొన్నారు.

'కేంద్ర పెన్షనర్లపై ఉదాసీనత తగదు'



ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు

డాబాగార్డెన్స్, మే 24 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాలతో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఆడుకుంటోందని డిఫెన్స్ కమిటీ చైర్మన్ రెడ్డి వెంకటరావు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు చేసి పదవీ విరమణ పొందిన వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని శనివారం డాబాగార్డెన్స్ సీజీహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ప్లకార్డులు చేతపట్టుకొని కేంద్రం తీరును నిరసించారు. వెంకటరావు మాట్లాడుతూ ఏప్రిల్ చివరి వారం నుంచి పెన్షనర్లు వైద్య సేవలు పొందేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత నెల వరకు ఎన్ఐసీ మాడ్యూల్లో ఇస్తున్న వైద్య సేవలను సీ డాట్ సాఫ్ట్‌వేర్‌లోకి మార్చారని, కొత్తది సక్రమంగా పనిచేయకపోవడంతో వైద్య సేవలు పడకేశాయన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రశేఖరరావు మాట్లాడుతూ లబ్ధిదారుల వివరాలు ఆన్‌లైన్‌లో కనిపించకపోవడంతో ఆస్పత్రిలో చేరిన రోగులు లక్షలాది రూపాయల నగదు చెల్లించాల్సి వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ ఇన్‌చార్జ్ డా.శ్యామ్ కిషోర్, ఎంఆర్‌డీ రాజు, రామకృష్ణ, ఆర్.సత్యనారాయణ, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

దారి కాసిన మృత్యువు

- కారు ఢీకొని దివీస్ ఉద్యోగిని మృతి
- టైరు పంక్చర్ కావడంతో దూసుకువచ్చిన వాహనం
- సంగివలస వద్ద యువతి రోడ్డు దాటుతుండగా ప్రమాదం



తిరుమలదేవి (ఫైల్‌ఫొటో)

తగరపువలస, మే 24 (ఆంధ్రజ్యోతి) : విధి ఎప్పుడు, ఎవరిని ఏ రూపంలో కాటే స్తుందో తెలియదు. అందుకు ఈ సంఘటనే ఉదాహరణ. తగరపువలస జాతీయ రహదారిపై శనివారం ఉదయం కారు ఢీకొని యువతి మృతి చెందింది. ఏలూరు జిల్లా చాట్రాయి మండలంలోని ఎర్ర వానిగూడెం గ్రామానికి చెం దిన ఉప్పలపాటి తిరుమలదేవి (25) రెండేళ్లుగా దివీస్ కంపె నీలో పిడిఎస్‌సి విభాగంలో కెమిస్టుగా పనిచేస్తోంది. ఆమె తల్లిదండ్రులు లక్ష్మీనారాయణరాజు, రమణి, సోదరి ఎర్రవానిగూడెంలో ఉండగా, తిరుమలదేవి అదే కంపెనీలో పనిచేస్తున్న మరో ముగ్గురు యువతులతో కలిసి సంగివలస వద్ద అపార్టుమెంటులో అద్దెకు నివాసం ఉంటోంది. కుమార్తెను అంత దూరం ఉద్యోగానికి పంపించడానికి తల్లిదండ్రులు తొలుత ఒప్పుకోలేదు. తనలా ఉద్యోగం చేస్తున్న వారితో కలిసి ఉంటానని ఆమె చెప్పడంతో అంగీకరించారు. దివీస్ ఉద్యోగుల్లో కొందరు సొంత వాహనాల్లో విధులకు వెళుతుండగా, మరికొందరు బస్సుల్లో వెళ్తుంటారు. తిరుమలదేవితో పాటు ఆమె రూమేట్స్ ప్రతి రోజూ కంపెనీకి బస్సులో విధులకు వెళ్లి, వస్తుంటారు. శనివారం కూడా నలుగురు బస్సు కోసం సంగివలస కూడలికి వచ్చారు. వారు వచ్చేసరికి బస్సు వెళ్లిపోవడంతో డ్రైవర్‌కు ఫోన్ చేయగా, తాళ్లవలస నుంచి మళ్లీ వెనక్కి వస్తానని, అప్పటివరకు రోడ్డు దాటి వేచి ఉంచాలని చెప్పాడు. దీంతో నలుగురు అవతల రోడ్డు నుంచి ఇవతల రోడ్డుకు వస్తుండగా విశాఖ నుంచి శ్రీకాకుళం వెళుతున్న కారు టైరు పంక్చర్ కావడంతో డివైడర్‌ను ఢీకొట్టి ఇవతల వైపు రహదారిపైకి దూసుకువచ్చింది. అదే సమయంలో రోడ్డు దాటుతున్న తిరుమలదేవిని బలంగా ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు సీఐ తిరుమలరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వాట్సాప్‌లో రైస్‌కార్డు సేవలు

- కార్డులో మార్పుచేర్పులకు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు
- మొత్తం ఎనిమిది రకాల సేవలు అందుబాటులోకి
- కొత్త కార్డు కోసం ఆప్షన్ లేకపోవడంపై అసంతృప్తి

అమరావతి, మే 24 (ఆంధ్రజ్యోతి): రైస్ కార్డులో మార్పుచేర్పులు, ఇతర సేవలకు దరఖాస్తు చేసుకునేందుకు మనమిత్ర (వాట్సాప్ గవర్నెన్స్) సేవలు శనివారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. ఇందులో ఎనిమిది రకాల సేవలు ఉన్నప్పటికీ, ప్రధానంగా కొత్త రైస్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే ఆప్షన్ లేకపోవడంతో దరఖాస్తుదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇలా దరఖాస్తు చేయాలి...

మొబైల్ ఫోనులో 'మనమిత్ర' వాట్సాప్ చాట్‌లోకి వెళ్లి 'హాయ్' అని టైప్ చేస్తే 'సేవను ఎంచుకోండి' అని వస్తుంది. దానిని క్లిక్ చేస్తే 'పౌర సేవను ఎంచుకోండి' అనే బాక్స్‌లో 'సివిల్ సప్లయిస్ సేవలు'పై క్లిక్ చేయాలి. 'దీపం' స్థితి, రైస్ డ్రా స్థితి, రైస్ ఈకేవైసీ స్థితి, రైస్ కార్డు సమర్పణ, రైస్ కార్డులో సభ్యులను జోడించడం, రైస్ కార్డులో సభ్యులను తొలగించడం, తప్పుగా జోడించిన ఆధార్ సీడింగ్ సవరణ, రేషన్ కార్డ్ విభజన దరఖాస్తు.. అనే 8 రకాల సేవలు కనిపిస్తాయి. వీటిలో మీకు అవసరమైన సేవను ఎంపిక చేసుకుని.. వివరాలను పూరించడం ద్వారా వాట్సాప్ ద్వారానే దరఖాస్తు చేసుకోవచ్చు.

జాప్యాన్ని నివారించడానికే...

కొత్త రైస్ కార్డులతో పాటు ఇతర సేవల కోసం ఈ నెల 7 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అయితే భారీసంఖ్యలో దరఖాస్తులు వచ్చిపడుతుండటంతో ఒత్తిడి పెరిగి సర్వర్లు డౌన్ అయిపోవడం, ఇతర సాంకేతిక సమస్యలతో వాటిని ఆన్‌లైన్ చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో దరఖాస్తుదారులు సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్‌లో రైస్ కార్డు దరఖాస్తులు సమర్పించడానికి వీలుగా 'మనమిత్ర' (వాట్సాప్ గవర్నెన్స్) సేవలను ఈ నెల 15 నుంచే అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే సాంకేతికపరమైన కారణాలతో ఈ సేవలను ప్రకటించిన సమయానికి అందుబాటులోకి తీసుకురాలేకపోయారు. ఎట్టకేలకు శనివారం నుంచి వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా దరఖాస్తుదారులకు కొంత వెసులుబాటు కల్పించారు. అయితే ఇందులో కొత్త రైస్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేకపోవడంతో ఇలాంటి వారంతా తప్పనిసరిగా సచివాలయాలకు వెళ్లాల్సిందే.

ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

మహారాణిపేట, మే 24 (ఆంధ్రజ్యోతి): యూపీఎస్సీ ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. ఆదివారం ప్రిలిమ్స్ పరీక్ష జరగనుంది. ఏవీఎన్ కళాశాల, ప్రభుత్వ మహిళా కళాశాలతో పాటు వివిధ కేంద్రాల్లో ఏర్పాట్లను, అక్కడ ఇన్విజిలేషన్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షార్థులకు ఇబ్బంది కలగకుండా నిబంధనల ప్రకారం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.

ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌కు బాంబు బెదిరింపు

(5వ పేజీ తరువాయి)

సిట్టింగ్ (ఎస్-2) కోచ్‌లో సీటు నంబర్ 80 వద్ద అనుమానాస్పద బ్యాగ్‌ను రైల్వే పోలీసులు గుర్తించారు. వెంటనే బాంబు స్క్వాడ్ తమ వద్ద ఉన్న పరికరాలతో తనిఖీ చేయగా...ఆ బ్యాగ్‌లో బాంబు లేదని తేలింది. దీంతో పోలీసులు బ్యాగ్‌ను తెరిచి చూడగా దుస్తులు, సబ్బులు, ఆధార్‌కార్డు లభ్యమయ్యాయి. ఆధార్ కార్డులోని వివరాలను బట్టి ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రీరామ్ తివారీదిగా గుర్తించారు.

ప్రయాణికుల ఆందోళన

రైలు ఆగిన వెంటనే బాంబు, డాగ్ స్క్వాడ్‌లు, పోలీసు బలగాలు కోచ్‌లలోకి ప్రవేశించి సోదాలు నిర్వహిస్తున్న సమయంలో బాంబు బెదిరింపు వచ్చిందని తెలుసుకున్న ప్రయాణికులు ఆతృతకు లోనై .భయాందోళనతో లగేజీ పట్టుకుని స్టేషన్ బయటకు పరుగులు తీశారు.

సింహగిరి దుర్ఘటనపై పూర్తిస్థాయి విచారణ ఎప్పుడు?

(5వ పేజీ తరువాయి)

ముందుకు వెళ్లలేకపోతున్నారు. అదొక్కటే కాకుండా చందనోత్సవం నిర్వహణలో అనేక లోపాలు బయటపడ్డాయి. టికెట్ల విక్రయాలు, దేవస్థానం అధికారుల నిర్లక్ష్యం వంటి అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రతి ఏటా ఈ ఉత్సవం వైఫల్యాలపై ప్రభుత్వానికి నివేదికలు సమర్పించడం తప్పితే అటు నుంచి ఎటువంటి చర్యలు లేకపోవడంతో ఇక్కడి అధికారులు, సిబ్బందిలో భయం లేకుండా పోయింది. ఇప్పుడు కూడా గోడ కూలి ఏడుగురు మరణించడం వల్ల చర్యలు చేపట్టారే తప్ప ఉత్సవ నిర్వహణలో లోపాలకు సంబంధించి ఎటువంటి విచారణ జరగలేదు. చర్యలూ లేవు. ప్రభుత్వం తాత్కాలిక నివేదిక చర్యలతో ఆగిపోకుండా పూర్తి ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. చందనోత్సవం అంటే అధికారులు అత్యంత జాగ్రత్తగా పనిచేసేలా చర్యలు చేపట్టాల్సి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

రికార్డులు తిరగరాసేలా యోగా డే

(5వ పేజీ తరువాయి)

భీమిలి వరకు 26.5 కి.మీ. పొడవునా 127 కంపార్టుమెంట్లు ఏర్పాటుచేస్తున్నామని, ప్రతి చోట 1,000 మంది పాల్గొంటారన్నారు. అన్నిచోట్ల ఇన్‌చార్జి, 10 మంది వలంటీర్లు ఉంటారన్నారు. ప్రతిచోట చిన్న వేదిక, మైక్ సిస్టమ్, అభ్యాసకులు కనిపించేలా ఎల్ఈడీ స్క్రీన్లు పెడతామన్నారు. తొమ్మిది కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా, 18.5 కి.మీ పొడవున రోడ్డుకు ఒక వైపు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రధాన రహదారిపై 1.24 లక్షల మందిని, మరొక 25 అదనపు వేదికల్లో మిగిలిన వారిని భాగస్వామ్యం చేస్తామన్నారు. ఆర్గానిక్ బ్రేక్‌ఫాస్ట్ పెట్టేందుకు యోచిస్తున్నట్టు కలెక్టర్ వివరించారు. జిల్లాలో వివిధ యోగా అసోసియేషన్లతో సమన్వయం చేసుకుని మూడు దశల్లో శిక్షణ అందిస్తామని, ఇప్పటికే టీవోటీ, మాస్టర్ ట్రైనీలను గుర్తించామని, వారి ద్వారా మండల, గ్రామ స్థాయిల్లో శిక్షణ ఇస్తామన్నారు.

వర్షం వస్తే ప్రత్యామ్నాయంగా ఏయూలో వేదిక

ఒకవేళ జూన్ 21న వర్షం వస్తే కార్యక్రమం నిర్వహణకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ప్రధాని, గవర్నర్, సీఎం, మంత్రులు, ఇతర ప్రముఖులు పది వేల మంది యోగాసనాలు వేసేలా షెడ్లు వేస్తున్నామని, ఇవి జూన్ 12కల్లా అందుబాటులోకి వస్తాయన్నారు. వర్షం లేకపోతే వుడా పార్కు సర్కిల్ నుంచి చిన వాల్తేర్ రోడ్డు, ఏయూ అవుట్‌గేటు మార్గం గుండా ఇంజనీరింగ్ కళాశాలకు అనుసంధానం చేస్తామన్నారు. సమీక్షలో ప్రభుత్వ విప్‌లు పి.గణబాబు, వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పి.విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్‌సీడ్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జీ, ఎన్టీఆర్ వైద్యసేవా వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డీసీపీలు అజిత వేజెండ్ల, మేరీ ప్రశాంతి, డీఆర్వో భవానీశంకర్, ఆర్డీవోలు శ్రీలేఖ, సంగీత్ మాధుర్, నేవీ, కోస్టుగార్డు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనగనగా...

(5వ పేజీ తరువాయి)

పరిష్కారంగా నిపుణులు చెబుతున్నారు. పిల్లలను పక్కలో వేసుకుని మీరు చెప్పే కథలు వారిని మంచి నిద్రకు ఉపక్రమించేలా చేస్తాయని పేర్కొంటున్నారు.

ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌కు దూరంగా..

ఒకసారి పిల్లలను కథలకు అలవాటు చేస్తే ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అడిగేందుకు కూడా ఆసక్తి చూపించరు. పిల్లలకు చెప్పేందుకు అనుగుణమైన కథలను ప్రతిరోజూ ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ కథలు చెప్పడం రాకపోయినా యూట్యూబ్‌లో అనేక చానెల్స్ ప్రత్యేకంగా కథలను అందిస్తున్నాయి. కొన్ని బుక్స్ కూడా ఉన్నాయి. వీటిని విని లేదా చదివి పిల్లలకు చెప్పవచ్చు. ఒకవేళ చెప్పేంత తీరిక లేకపోతే పిల్లలను పక్కలో వేసుకుని ఆడియో స్పీకర్ ద్వారా వినిపించవచ్చు. అయితే, ఆ కథ వినే క్రమంలో పిల్లలకు వాటి గురించి విశ్లేషించి చెప్పడం అవసరం అని నిపుణులు చెబుతున్నారు.

ఈ సమస్యలకు పరిష్కారం

ప్రస్తుతం ఎంతోమంది పిల్లలు చిన్న వయసు నుంచే హైపర్‌గా రియాక్ట్ కావడం, ఒత్తిడికి గురికావడం, చిరాకు, కోపం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది తల్లిదండ్రులు, గురువులు చెప్పే మాట కూడా వినేందుకు ఆసక్తి చూపించరు. వద్దని వారించినా వినిపించుకోని స్థితిలో ఉన్నారు. కొందరు చిన్నారులు తినేందుకు కూడా ఆసక్తి చూపించరు. ఈ తరహా సమస్యలకు కథలు వినడం పరిష్కారమని నిపుణులు చెబుతున్నారు. ఏడాది వయసు నుంచే పిల్లలకు కథలను చెప్పడం అలవాటు చేయాలి.

నైపుణ్యాలను మెరుగుపరచడంలో దోహదం

కథలు అనేవి చిన్నారుల్లో అనేక నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు ఉపయోగపడతాయి. కథలు చదవడం వల్ల పిల్లలకు మేలు కలుగుతుంది. పిల్లల్లో ఆలోచనాత్మక, విశ్లేషణాత్మక శక్తి పెరగడంతోపాటు కొత్త విషయాన్ని తెలుసుకోవాలనే ఆసక్తి పెరుగుతుంది. కొన్ని కథల్లో ఉండే నీతి వారి జీవితాలపై ప్రభావాన్ని చూపిస్తుంది. పిల్లల్లో సానుకూల దృక్పథాన్ని పెంచడంలో కీలకంగా ఉంటాయి. అలాగే, మాట్లాడే తీరులో మార్పు వస్తుంది. వినే శక్తి, మంచి, చెడులను గుర్తించే సామర్థ్యం కథలతో పెరుగుతుంది. కథలు పట్ల ఆసక్తి పెరిగే చిన్నారులు ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌కు దూరంగా ఉంటారు. ఇది అనేక అనర్థాల నుంచి చిన్నారులను రక్షిస్తుంది. కాబట్టి, తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు ప్రతిరోజూ ఏదో ఒక కథను చెప్పాలి. ఇది వారి జీవితాన్ని మెరుగ్గా మలచేందుకు దోహదం చేస్తుంది.

- డాక్టర్ ముత్యాల బాలాజీ
మానసిక నిపుణులు







సాగరతీరంలో యోగాసనాలు వేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, నగరవాసులు

విశాఖ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెబుదాం

» జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోల బాలవీరాంజనేయస్వామి

» బీచ్ రోడ్డులో ఘనంగా యోగా మాసోత్సవం



బాలవీరాంజనేయస్వామి




ఆసనం వేసిన కలెక్టర్, అనిత, బాలవీరాంజనేయస్వామి, తదితరులు

బీచ్ రోడ్డు, మే 24, (ఆంధ్రజ్యోతి) : విశాఖ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి అన్నారు. అంతర్జాతీయ యోగా మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఆర్కే బీచ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మందిని, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి 5 లక్షల మందిని వచ్చే నెల 21న విశాఖలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగస్వా మ్యం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విశేషమైన గుర్తింపు కలిగిన మహా విశాఖ నగరం ప్రాశస్త్యాన్ని, విశిష్టతను, ఖ్యాతిని రెట్టింపు చేసేలా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అందరం కలిసికట్టుగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. యోగా ఎన్నో మానసిక రుగ్మతలకు సమస్యలకు విరుగుడు చూపిస్తుందన్నారు. అందరికీ మంచి ఆరోగ్యాన్ని అందించడానికి దోహదపడుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జూన్ 21న జరిగే ఈ మహోత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ విజయం ఒక్క విశాఖ, రాష్ట్రానికే కాదని, దేశానికి ప్రపంచ స్థాయి రికార్డును అందించాలన్నారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ యోగా అభ్యసనం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంగా సిద్ధిస్తుందన్నారు. మానసిక ఒత్తిడి, ఆందోళనలను తగ్గించడానికి యోగా చాలా ఉపయోగకరమన్నారు. యోగా ద్వారా కీళ్ళ నొప్పులు, వెన్ను నొప్పులు, మోకాళ్ల నొప్పులు మొదలైన వాటిని తగ్గించుకోవచ్చన్నారు. భారతీయ సంస్కృతిలో యోగా ఒక భాగమని, అదేవిధంగా జీవన విధానంలో భాగమని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు గండి బాబ్జీ, డీఆర్వో భవానీశంకర్, డీసీపీ అజిత వేజేండ్ల, పోలీస్ అధికారులు, నేవల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు

గాజువాక: స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా శనివారం చిన్నారులకు మ్యూజికల్ చైర్, ఖోఖో పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయంలో పుస్తకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి బి.చంద్రకళ కోరారు.





5వ రోజుకు ఉక్కు కాంట్రాక్టు కార్మికుల నిరవధిక సమ్మె

ఉక్కుటౌన్‌షిప్, మే 24 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికుల నిరవధిక సమ్మె శనివారం నాటికి 5వ రోజుకు చేరింది. కాంట్రాక్టు కార్మికులను విధుల నుంచి తొలగించవద్దని, తొలగించిన వారిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20 నుంచి సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. ఇదిలావుండగా వరుసగా 3 రోజుల పాటు విధులకు హాజరవ్వకుండా సమ్మెలో పాల్గొంటున్న వారికి నోటీసులిచ్చి తొలగించాలని కాంట్రాక్టర్లకు యాజమాన్యం సూచించినా వారు చర్యలు చేపట్టలేదు. కొత్తవారిని నియమించుకోవాలని అధికారులు సూచిస్తున్నప్పటికీ ప్లాంటులో పనులు చేసేందుకు ఉన్నపలంగా ఎవరూ ముందుకు రావడం లేదని తెలిసింది. తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని కాంట్రాక్టు కార్మిక సంఘ నాయకులు పేర్కొంటున్నారు.

ఇదిలావుండగా ప్లాంటులో రెండు వర్క్స్ జోన్లలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న మొత్తం కాంట్రాక్టు కార్మికులు నాలుగు రోజులుగా సమ్మెకు వెళ్లడంతో యాజమాన్యం ఆగ్ర హం వ్యక్తం చేసింది. ఈ విభాగాల్లోని మొత్తం కాంట్రాక్టు కార్మికుల పాసులను రద్దు చేసి కొత్తవారిని నియమించాలని ఆదేశించినట్టు తెలిసింది. కాగా సమ్మెలో పాల్గొంటున్న కార్మికులు డ్యూటీకి రాకపోతే గేటు పాసులను రద్దు చేసి, బయోమెట్రిక్‌ను తొలగిస్తామని కాంట్రాక్టర్లు హెచ్చరించినట్టు సమాచారం.

ఆర్ఎల్‌సీ సమక్షంలో చర్చలు రేపు

స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం, కాంట్రాక్టు కార్మిక సంఘాల మధ్య ఆర్ఎల్‌సీ సమక్షంలో సోమవారం చర్చలు జరగనున్నాయి. ప్రస్తుతం కాంట్రాక్టు కార్మికులు నిరవధిక సమ్మెలో ఉన్న క్రమంలో జరుగుతున్న ఈ చర్చలు ఆసక్తికరంగా మారాయి.

రక్తదాన శిబిరానికి స్పందన

అగనంపూడి, మే 24 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయం బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సౌజన్యంతో ఏరియా ఆస్పత్రిలో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన వచ్చింది. శిబిరాన్ని ప్రారంభించిన ఆస్పత్రి వైద్యురాలు ఉష మాట్లాడుతూ ఆరోగ్యవంతులంతా రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ల్యాబ్ ఇన్‌చార్జి సంతోషి రూప, వైద్యులు భక్తివాత్సల్య, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

మహానాడును విజయవంతం చేయాలి

» టీడీపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ ప్రసాదుల శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాదుల శ్రీనివాస్

గాజువాక, మే 24 (ఆంధ్రజ్యోతి): కడప జిల్లాలో ఈ నెల 27 నుంచి మూడు రోజుల పాటు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ మహానాడును విజయవంతం చేయాలని నియోజకవర్గ కన్వీనర్ ప్రసాదుల శ్రీనివాస్ కోరారు. శనివారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజవర్గానికి సంబంధించి నిర్వహించిన మినీ మహానాడులో ప్రస్తావించిన అంశాలు, తీర్మానాలను రాష్ట్ర కమిటీకి విన్నవించామన్నారు. కడపలో జరిగే మహానాడుకు గాజువాక నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు. మహానాడులో స్టీల్‌ప్లాంటుకు పూర్వ వైభవం తీసుకురావాలని, గంగవరం పోర్టు మత్స్యకారులకు న్యాయం చేయాలని, జెట్టీ నిర్మాణం, ఏపీఐఐసీ, గాజువాకలో మహిళా కోర్టు ఏర్పాటుకు, తదితర ప్రధాన సమస్యలపై ప్రస్తావన వస్తుందన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు నల్లూరు సూర్యనారాయణ, అక్కిన లక్ష్మణరావు, రట్టి వాసు, నమ్మి అప్పారావు, పి.రంగా యాదవ్, శివప్రసాద్, విల్లా రామ్మోహన్‌కుమార్, నాగేశ్వరరావు, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ఆడుకునేందుకు వెళ్లి కానరాని లోకాలకు..

ఏలేరు కాలువలో పడి మృతి చెందిన బాలుడు
కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులు

ఉక్కుటౌన్‌షిప్, మే 24 (ఆంధ్రజ్యోతి): స్నేహితులతో క్రికెట్ ఆడుకుంటానని తల్లిదండ్రులకు చెప్పి ఇంటి నుంచి వెళ్లిన తమ కుమారుడు విగతజీవిగా మారడంతో వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. స్టీల్‌ప్లాంట్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అగనంపూడి సమీపంలోని శనివాడ ప్రాంతానికి చెందిన చట్టి పైడిరాజు కుమారుడు చట్టి యశ్వంత్ (13) శనివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడుకునేందుకు వెళ్తున్నానని తల్లిదండ్రులకు చెప్పి బయటకు వెళ్లాడు. అయితే యశ్వంత్ అగనంపూడి సమీపంలో గల ఏలేరు కాలువలో పడి మృతి చెందాడు. కాలువలోని నీటి ప్రవాహానికి మృతదేహం కేబీఆర్ రిజర్వాయర్ వద్దకు కొట్టుకువచ్చింది. రిజర్వాయర్ వద్ద మృతదేహం ఉన్నట్టు గుర్తించిన సిబ్బంది స్టీల్‌ప్లాంట్ పోలీసులకు సమాచారం అందించారు. అయితే గుర్తు తెలియని విద్యార్థి మృతదేహంగా పోలీసులు తొలుత భావించారు. ఈ మేరకు మృతుని ఫొటోను వాట్సాప్ గ్రూపులో షేర్ చేశారు. ఇదిలావుండగా ఆడుకునేందుకు వెళ్లిన తమ కుమారుడు సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో యశ్వంత్ తండ్రి స్థానికంగా వాకబు చేశారు. ఈ క్రమంలో వాట్సాప్ గ్రూపులో యశ్వంత్ ఫొటో చూసిన తల్లిదండ్రులు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. కాగా ఎంతమంది ఆడుకునేందుకు వెళ్లారు, ప్రమాదవశాత్తు యశ్వంత్ కాలువలో జారి పడ్డాడా, మరే ఇతర కారణం ఏమైనా ఉందా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



యశ్వంత్ మృతదేహం

ఎన్నికల ప్రక్రియ సులభతరం దిశగా సాఫ్ట్‌వేర్ రూపకల్పన

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని



సమావేశంలో మాట్లాడుతున్న నీలం సాహ్ని

వెంకోజీపాలెం, మే 24 (ఆంధ్రజ్యోతి) :ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రక్రియను సులభతరం చేసేందుకు ఎన్నికల నియమ నిబంధనలను ప్రకారం సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలు చేపడుతున్నట్టు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని తెలిపారు. శనివారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహించే ఎన్నికలు, ఓటర్ల నమోదు, ఓటర్ జాబితా తయారీ, సంబంధిత పోలింగ్ స్టేషన్లు, పోటీ చేసే అభ్యర్థుల వివరాలు, నామినేషన్ జాబితా, ఎన్నికలకు సంబంధిత ఇతర ప్రకియలను సులభతరం చేసేందుకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి వివరాలతో కూడిన సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను వివరించి వాటిపై మరిన్ని సలహాలు, సూచనలను తీసుకునేందుకు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, పంచాయతీల ఎన్నికల నిర్వహణ నుంచి గురించి చర్చిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ ఆన్‌లైన్ అప్లికేషన్‌లో ఎన్నికలు నిర్వహించే ఎలక్షన్ కమిషనర్, సీడీఎంఏ, కమిషనర్లు, అధికారులు, సిబ్బంది, ఓటరు పోర్టల్, పోటీ చేసే అభ్యర్థుల పోర్టల్, లాగిన్, వినియోగించే ప్రక్రియ వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సాఫ్ట్‌వేర్‌లో 1,200 మందికి ఒక పోలింగ్ స్టేషన్ తయారీ, వివరాలు, రూట్ మ్యాప్ కేటాయింపు, ఓటరు లిస్టు తయారీ, ఓటరు, పోటీ చేయు అభ్యర్థులు స్వయంగా తన పేరును తెలుసుకోవచ్చని, ఓటరు డోర్ నంబర్ సవరణ, ఓటర్ వేకెన్సీ, చనిపోయిన, డిస్‌క్వాలిఫై వివరాలు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలు, పోలింగ్ స్టేషన్ల వివరాలు, పోటీ చేయు అభ్యర్థుల పేర్లు, రిజర్వేషన్లు, ఎన్నికల గుర్తుల కేటాయింపు తదితర ఎన్నికలకు సంబంధించిన నిర్వహణ వివరాలు సులభతరం చేసేందుకు ఈ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి వల్ల ఎన్నికలు నిర్వహించు అధికారులకు, సిబ్బందికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అనంతరం సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన అప్లికేషన్ పూర్తి వివరాలను స్టేట్ ఎలక్షన్ కమిషన్ సెక్షన్ ఆఫీసర్ కేఎస్ కుమార్ పీపీటీ ద్వారా అధికారులకు వివరించారు. కార్యక్రమంలో ఏడీసీలు డీవీ రమణమూర్తి, ఎస్ఎస్ వర్మ, జడ్సీలు, డీసీఆర్ ఎస్.శ్రీనివాస్, పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణారావు, సిటీ ప్లానర్ ధనుంజయరెడ్డి, డీసీపీ రామ్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

మహారాజా బ్యాంకుకు భారత్ రత్న సహకారిత సమ్మాన్-2025 అవార్డు



అవార్డు అందుకుంటున్న మహారాజా బ్యాంక్ జనరల్ మేనేజర్ మురళీకృష్ణ వర్మ

విశాఖపట్నం, మే 25 (ఆంధ్రజ్యోతి): మహారాజా బ్యాంకుకు భారత్ రత్న సహకారిత సమ్మాన్-2025 అవార్డు లభించింది. అలాగే బెస్ట్ ఛైర్‌పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు, బెస్ట్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ (ఆంధ్రప్రదేశ్) అవార్డులు కూడా వరించాయి. ముంబైలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మహారాజా బ్యాంక్ జనరల్ మేనేజర్ ఎం.మురళీకృష్ణ వర్మ పాల్గొని ఈ అవార్డులను అందుకున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ సతీశ్ మరాఠే, భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కమ్యూనికేషన్ అండ్ ఐటీ డైరెక్టర్ సుమణేశ్ జోషి, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ లక్ష్మీదాస్ చేతుల మీదుగా మురళీకృష్ణ వర్మ అవార్డులను అందుకున్నారు.

'అర్హులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి'

మల్కాపురం, మే 24 (ఆంధ్రజ్యోతి): అర్హులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని సీపీఐ పశ్చిమ నియోజకవర్గ సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు డిమాండ్ చేశారు. ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తు వాల్ పోస్టర్‌ను శనివారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మేరకు జూన్ 2న నియోజకవర్గంలోని మండల రెవెన్యూ కార్యాలయాల వద్ద ఆందోళన చేస్తామన్నారు. కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలన్నారు. కాగా పారిశ్రామిక ప్రాంతంలో శనివారం నుంచే ఆందోళనను ప్రారంభించామన్నారు.

'మేహాద్రిగెడ్డ'లో ఈతకు దిగి వ్యక్తి మృతి



విజయ్‌కుమార్ మృతదేహం

గోపాలపట్నం, మే 24 (ఆంధ్రజ్యోతి): మేహాద్రిగెడ్డ రిజర్వాయర్‌లో ఈతకు దిగి ఓ వ్యక్తి మృతి చెందాడు. పెందుర్తి పోలీసులు తెలిపిన వివరా ప్రకారం ప్రహ్లా దపురానికి చెందిన దాసరి విజయ్‌కుమార్(41) కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేసేవాడు. శనివారం మధ్యాహ్నం ఆయన స్నేహితులతో కలిసి మేహాద్రిగెడ్డ రిజర్వాయర్‌కు ఈతకు వెళ్లాడు. ఈ క్రమంలో స్పిల్‌వేకు కాస్త దూరంగా ఈదుకుంటూ వెళ్లాక విజయ్‌కుమార్‌కు ఆయాసం రావడంతో నీటిలో మునిగిపోయాడు. దీంతో స్నేహితులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం 6.30 గంటలకు విజయ్‌కుమార్ మృతదేహం లభ్యం కావడంతో పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. కాగా విజయ్‌కుమార్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

పినగాడిలో కొండచిలువ కలకలం



పట్టుకున్న కొండచిలువతో స్నేక్ క్యాచర్ కిరణ్ బృందం

పెందుర్తి, మే 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని పినగాడి వ్యవసాయ భూముల్లో సుమారు 15 అడుగుల కొండచిలువ కలకలం రేపింది. శనివారం పొలాలకు వెళ్లిన గ్రామస్థులు కొండచిలువను చూసి భయాందోళనకు గురై వెంటనే స్నేక్ క్యాచర్ కిరణ్‌కు సమాచారం అందించారు. దీంతో కిరణ్ బృందం అక్కడకు చేరుకుని సుమారు రెండు గంటల పాటు శ్రమించి కొండచిలువను పట్టుకున్నారు. పరిసర ప్రాంతంలో కొండచిలువ గుడ్లు కనిపించడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కొండచిలువతో పాటు దాని గుడ్లను కంబాలకొండ అటవీశాఖ అధికారులకు అప్పగించారు.

స్టీల్‌ప్లాంట్ రోడ్డులో కారు ప్రమాదం: నుజ్జయిన ముందు భాగం

ఉక్కుటౌన్‌షిప్, మే 24 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ ఆస్పత్రి మార్గంలో శనివారం మధ్యాహ్నం ఓ కారు చెట్టును బలంగా ఢీకొనడంతో ముందు భాగం పూర్తిగా నుజ్జయింది. ఆస్పత్రి జంక్షన్ నుంచి కణితి కూడలి వైపు వస్తున్న కారు అదుపు తప్పి అవతల రోడ్డుపైకి దూసుకువెళ్లి బలంగా ఓ చెట్టును ఢీకొంది. కారులో బెలూన్లు ఓపెన్ కావడంతో ఎవరికి ఏమీ కాలేదు. అయితే ప్రమాదం జరిగాక కారులో ఉన్న వ్యక్తులు అక్కడే వాహనాన్ని విడిచిపెట్టి వెళ్లిపోయారు. దీనికి సంబంధించి తమకు ఎవరూ ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు.

శిష్టకరణాల్లో వెనుకబడిన వర్గాలకు చేయూతకు కృషి

ఎన్.ఎ.డిజంక్షన్, మే 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వెనుకబడిన శిష్టకరణ వర్గాల చేయూతే లక్ష్యంగా సంఘ సభ్యులంతా పనిచేయాలని రాష్ట్ర శిష్టకరణ సంఘం ఉపాధ్యక్షుడు బద్రిమహంతి వెంకట్రావు పేర్కొన్నారు. బాజీజంక్షన్ ఆర్.ఆర్.ఫంక్షన్ హాల్‌లో శనివారం రాత్రి చంద్రనగర్ శిష్టకరణ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ శిష్టకరణ సంఘాలను బలోపేతం చేయడానికి రాష్ట్ర సంఘం చేయూతనందిస్తుందన్నారు. ఓబీసీ సాధనకు శాయశక్తులా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. వెనకబడిన కుటుంబాల పిల్లలకు చదువులు, పెళ్లిళ్లకు ఎటువంటి సహకారం కావాలన్నా తమ కమిటీకి తెలియజేస్తే రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతామని రాష్ట్ర కార్యదర్శి మానాపురం గౌరీశంకరరావు అన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చక్రధర మహంతి కవితతో పాటు సత్యప్రసాద్, బి.సత్యారావు, ఎస్.హేమసుందర్, ఎస్.వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయం అహల్యాబాయి హోల్కర్ జీవితం

శ్రీనగర్, మే 24 (ఆంధ్రజ్యోతి): ధర్మ రక్షణ కోసం అహల్యాబాయి హోల్కర్ ఎన్నో ఆలయాలను నిర్మించారని బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. 71వ వార్డు పరిధి విశ్వేశ్వరాయ నగర్‌లో శనివారం బీజేపీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి కట్టా పద్మ ఆధ్వర్యంలో అహల్యాబాయి హోల్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కరణంరెడ్డి మాట్లాడుతూ అహల్యాబాయి కాశీ నుంచి రామేశ్వరం వరకు 240 దేవాలయాలను అభివృద్ధి చేశారన్నారు. 17వ శతాబ్దంలో 30 ఏళ్లపాటు మరాఠా సామ్రాజ్యాన్ని అహల్యాబాయి హోల్కర్ పరిపాలించి మహిళలకే ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఆమె ఆశయాలకు అనుగుణంగా ప్రధాని మోదీ ధర్మ పాలన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు దేనంకొండ కృష్ణంరాజు, కో-కన్వీనర్ ఎల్.సోంబాబు, పావని, రోహిణి, నాగేశ్వరరావు, మంజుల, జ్యోతి, అనిత, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **ఏస్** : లీలామహల్, శ్రీరామా, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), లిఖిత (శ్రీహరిపురం)
- **మిషన్ ఇంపాజిబుల్** : జగదాంబ
- **ఫైనల్ డెస్టినేషన్** : శారద
- **నిశ్శబ్దప్రేమ** : రమాదేవి, నరసింహ (గోపాలపట్నం),
- **సింగిల్** : మెలోడి, శరత్, కామేశ్వరి, గోకుల్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), మోహిని (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **శుభం**: శ్రీకన్య, కిన్నెర, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), గణేష్ (తగరపువలస)
- **హిట్3**: రమాదేవి, సంగం, శ్రీరామ, గోకుల్, మౌర్య (గోపాలపట్నం), సీతారామయ్య (పరవాడ), తాతా (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 16, వంకాయలు (తెలుపు) 20, వంకాయలు (నలుపు) 20, బెండకాయలు 18, పచ్చిమిర్చి 28, కాకరకాయలు 32, బీరకాయలు 36, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 30, క్యాబేజీ 16, క్యారెట్ 40 దొండకాయలు 18, బంగాళదుంపలు 18, అరటికాయ (పెద్దది) 9, మునక్కాడలు (కిలో) 54, అల్లం (పాతది)54, బరబాటి 24, ముల్లంగి 30, నిమ్మకాయలు (కిలో) 80, బద్దచిక్కుడు 40, దోసకాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 98, కీరదోస 28, క్యాప్సికమ్ 54, పొట్లకాయ (పెద్దది)28, చేమదుంపలు 36, చిలగడదుంపలు 38, కంద 64, గోరుచిక్కుడు 32, దేముడుచిక్కుడు 64, కూరపెండలం 26, బ్రకోలి 45, నూల్‌కోల్ 34, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 20, కర్రపెండలం 18, మామిడి అల్లం 56, బూడిద గుమ్మడికాయ 20, బొప్పాయి 28, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	513
విజయనగరం	517
శ్రీకాకుళం	517

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	105
లైవ్ ధర	125
విత్ స్కిన్	220
స్కిన్‌లెస్	230

CLASSIFIEDS

ADMISSIONS

★ DDR College, Visakhapatnam. Best job guaranteed Bachelor & Diploma Courses. MPHW/GNM, DMLT/B.Sc. MLT, D.Anastesia, Dialysis, D.Cathlab, Physiotherapy. 30 yrs old campus, 100% Theory & Practicals, Practicals @ KGH, 100% Placements. Best College in Vizag. www.ddrgroupinstitutions.com. Phs: 8919624744, 9885194049 AJV_241264

CHANGE OF NAME

★ I, BANDI KISHORE, S/o. Bandi Ammiraju, resident of D.No.13-30-7/16, Dandu Bazar, Maharanipeta, Visakhapatnam. My surname was wrongly mentioned in my Son's SSC certificate as PREMA KISHORE instead of BANDI KISHORE. Henceforth I am being called as BANDI KISHORE S/o. Bandi Ammiraju, for all purposes.

CHANGE OF NAME

★ I, PUTTA VENKATA RAO (Old Name), S/o. Putta Bheemanna setty, resident of 55-1-212, Desapatrunipalem, Visakhapatnam. Change my name from PUTTA VENKATA RAO (Old Name) to PUTTA VENKATA RAMANA (New Name). Henceforth I am being called as PUTTA VENKATA RAMANA (New Name), for all purposes. AJV_ 242237

CHANGE OF NAME

★ I, MOHAMMAD FARAAZ VAZIR KHAN (Old Name) S/o. Kareem Mohammad Firoz Khan, resident of 1-42-33/2, Ramakrishna Nagar, Srikakulam. Change my name from MOHAMMAD FARAAZ VAZIR KHAN (Old Name) to VAZIR MOHAMMAD FARAAZ KHAN (New Name). Henceforth I am being called as VAZIR MOHAMMAD FARAAZ KHAN (New Name) for all purposes. AJV_ 242238

CHANGE OF NAME

★ I, TARAPATLA SUSHEELA (Old Name), W/o. Shivalanka Ramanamurthy, resident of 37-11-112, PRR Gardens, NGGO Col., Visakhapatnam. Change my name from TARAPATLA SUSHEELA (Old Name) to SHIVALANKA SUSILA (New Name). Henceforth I am being called as SHIVALANKA SUSILA (New Name), for all purposes. AJV_ 242239

CHANGE OF NAME

★ I, KOLAPARTHY CHARISHMA (Old Name), W/o. Kottana Raja Achutha Naidu, resident of 14-9-51, Sagi Subba Raju Veedhi, Gavarapalem, Anakapalle, A.P. Change my name from KOLAPARTHY CHARISHMA (Old Name) to KOLAPARTHY CHARISHMA DEVI MARIYAMMA (New Name). Henceforth I am being called as KOLAPARTHY CHARISHMA DEVI MARIYAMMA (New Name) W/o. Kottana Raja Achutha Naidu, for all purposes. AJV_ 242240

FLATS FOR SALE

★ Sujatha Nagar. Harsha Residency. 2 BHK, E&W, 1200 sft. Full Furnished, 80 ft. Road, Venkatadri Nagar. Cont.: 8764366909 AJV_241261

★ Newly Built 2 BHK Flats. East facing 1050 Sft. Near Marvel School, Bhanoji thota, Gajuwaka, VSP. Contact : 92345 79736. AJV_241259

★ 2 BHK 1225 Sft. and 1165 Sft., Flat for Sale. Sharada Enclave, Sandipini Nagar, Yendada. 100% Bank Loan available. Cont : 9493881443. AJV_241253

★ Dwarakanagar : 2 BHK Premium Flats N & E Facing. Ready to occupy, Nr. B.V.K. College, VSP & 3BHK Running Project Flats avail @ Pineapple Colony, VSP. Ph: 9542794669. AJV_241254

SPOKEN HINDI

» Learn Online / Offline Spoken Hindi / English, French & German within 30 Days. 100% Guarantee for all Ages. Free Demo. Cont : 98495 42456. AJB_102

PLOTS FOR SALE

VUDA Approved Plots
- 3388 Sq.yds N/W corner
- 267 Sq.yds (40x60) N/F at INS KALINGA, BHEEMELI
- 444.44 Sq.yds (80x50) N/F at INS KALINGA, BHEEMELI
- 300 Sq.yds (60x45) East Facing at P.M.PALEM

9989156587, 9848877544

PLOTS FOR SALE

★ Plot for urgent sale : Near Rama Narayan temple, Sarika village VZM 200 sqr yards S/Facing 12 Lakhs very Very Urgent Cell: 9492011364 AJV_242235

★ సింహపురి 179 sq.yds., S/F & పద్మవతి లేఅవుట్ 279 sq.yds., W/F & మధురవాడ పంచాయతీ 200 గ॥ S/F, అమ్మకం. డైరెక్ట్ పార్టీస్. సంప్ర॥ 8309494629 AJV_231200

TO-LET

★ పూర్ణా మార్కెట్ దుర్గాలమ్మ గుడి జంక్షన్ గ్రౌండ్ ఫ్లోర్ - షాపు (45x12 ft.), ఫస్ట్ ఫ్లోర్ - హౌస్ అద్దెకు కలదు. సంప్ర॥ 9292456413, 9949925718 AJV_241255

TO-LET COMMERCIAL

★ 6 Room Indp. Building suitable for Clinics / Doctor Chambers / Diagnostic Centre. Nr. Madhurawada Flyover, Opp. D-Mart, Krishna Nagar Road. Cont.: 9441249331, 9494671791 AJV_241256

HOUSE FOR SALE

» Gajuwaka, Chaitanya Nagar: North Facing, G+1 (2 BHK) Inde House Sale in 290 Sq.yards, 2 Car Parking. ✆ 82477 43887 / 94946 70679 AJB- 432

» Vijayanagaram, JNTU Jn. towards RK Township Near Orissa Daba, E/F, 222 Sq.Yards (33.3X60) 3 Bed room individual house for sale. full residential area. Vastu & Bank loan available. 9703116256. AJB_299

COMMERCIAL PLOT LEASE / SALE

300 Sq.yds. 45x60 N/W Corner. Both side 30F Road LRS. Approved 12x12 Room. Close to NH Lankelapalem.
Note : Not suitable for Residential
✆ 8519817366 8500562468

WANTED

★ కూర్మన్నపాలెం, దువ్వాడ రైల్వేస్టేషన్ రోడ్‌లో గల మా రెస్టారెంట్‌లో పనిచేయుటకు సౌత్ ఇండియా, నార్త్ ఇండియన్ చెఫ్, అసిస్టెంట్స్ & హెల్పర్స్ కావలెను సంప్ర॥ 9908827300. AJV_242234

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

For Advertisement Contact : 9963231176, 9966165093